వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 101 విశాఖపట్నం, 27 జనవరి 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## రంగరంగ వైభవంగా గణతంత్ర వేడుకలు



**న్యూఢిల్లీ:** దేశ రాజధానిలో భారత 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దేశంలోని విభిన్న సంస్కృతులను చాటేలా శకటాల ప్రదర్శన జరిగింది. సైనిక శక్తి ప్రదర్శిస్తూ త్రివిధ దళాలు కవాతును నిర్వహించాయి. వీటిలో నారీ శక్తి, అగ్నివీరులు ప్రధాన ఆకర్షణగా మారారు. అగ్నివీరులకు ఇదే తొలి పరేడ్ కావడం గమనార్హం. ఈ గణతంత్ర వేడుకలో అనేక ప్రాధాన్యతలు చోటు చేసుకున్నాయి.

రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా ఈజిప్టు అధ్యక్షుడు ఇప్పటి వరకు పరేడ్ నిర్వహించే మార్గాన్ని రాజ్‌పథ్‌గా పిలిచేవారు.. కానీ, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సెంట్రల్ విస్టా పునర్నిర్మాణంలో భాగంగా కొన్ని మార్పులు చేసిన ఈ మార్గం పేరును కర్తవ్య పథ్‌గా మార్చింది. ఈ ఏడాది వేడుకలకు ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా ఎల్ సీసీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

తొలిసారి ఈజిప్టు సాయుధ దళాల కవాతు ముఖ్య అతిథి అబ్దెల్ ఫతాహ్ ఎల్-సీసీతో కలిసి వేదిక వద్దకు చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. కర్తవ్య పథ్ నుంచి గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ప్రధాని మోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, త్రివిధ దళాల అధిపతులు జాతీయ యుద్ధ స్మారక చిహ్నం వద్ద నివాళులర్పించారు. ఈ గణతంత్ర వేడుకల్లో మొదటిసారి ఈజిప్టు దేశానికి చెందిన సైనిక బృందం కూడా కవాతులో పాల్గొంది. ఈజిప్టు సాయుధ దళాల ప్రధాన శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 144 మంది సైనికులు కవాతు చేశారు.

తొలిసారి పూర్తి మహిళా బృందం: పూనమ్ గుప్తా నేతృత్వం సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌లోని మొత్తం మహిళా బృందం ఈ ఏడాది హైలైట్‌లలో ఒకటి. నేవీతో సహా అనేక ఇతర కవాతు బృందాలు మహిళలను కలిగి ఉన్నాయి. ఒక మహిళా అధికారి నేతృత్వంలోని నౌకాదళ బృందంలో ముగ్గురు మహిళలు, ఆరుగురు అగ్నివీర్లు ఉన్నారు. కొత్త సాయుధ దళాల నియామక పథకం మొదటి బ్యాచ్‌లో సైనికులు వీరు. కాగా, మహిళా బృందానికి అసిస్టెంట్ కమాండెంట్ పూనమ్ గుప్తా నేతృత్వం వహించారు. 29 ఏళ్ల దిశా అమృత్ 144 మంది యువ సైలర్లున్న నౌకాదళ కవాతు బృందానికి నేతృత్వం వహించారు. లెఫ్టినెంట్ చేతనాశర్మ ఆకాశ్ గగనతల రక్షణ వ్యవస్థకు నాయకత్వం వహించారు. వాయుసేన కవాతు బృందాన్ని స్క్వాడ్రన్ లీడర్ సింధూ రెడ్డి ముందుండి నడిపించారు.

రష్యా ట్యాంకులు దూరం: దేశీయ క్షిపణులు, ఆయుధాలు కాగా, ఈ ప్రదర్శనలో ఆయుధ వ్యవస్థల కోసం ఆత్మనిర్భర్త (స్వయం-విశ్వాసం) నినాదంతో భాగంగా ఈసారి రష్యన్ ట్యాంకులు దూరం పెట్టారు. భారతదేశంలో తయారైన అర్జున్, ఆకాష్ క్షిపణి వ్యవస్థతో సహా భారతదేశంలో తయారైన ఇతర వ్యవస్థలను ప్రదర్శనలో ఉంచారు. అలాగే గౌరవవందనంలో దేశీయంగా రూపొందించిన 105ఎంఎం లైట్ పీల్డ్ గన్స్ ను ఉపయోగించారు.

ఆకట్టుకున్న శకటాలు, ప్రదర్శనలు 23 శకటాలు ప్రదర్శనలో ఆకట్టుకున్నాయి. వీటిలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 17, వివిధ ప్రభుత్వ మంత్రిత్వ శాఖల నుంచి 6 పాల్గొంచుకున్నాయి. ఇవి భారతదేశ సాంస్కృతిక వారసత్వం, ఆర్థిక పురోగతి, జాతీయ భద్రతను వివరించాయి. దేశవ్యాప్త "వందే భారతం" నృత్య పోటీల ద్వారా ఎంపికైన 479 మంది కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. దేశ వ్యాప్త పోటీల ద్వారా నర్తకిలను ఎంపిక చేయడం ఇది రెండోసారి.

హైలెట్‌గా డేర్ డెవిల్స్ బృందం మోటార్ సైకిల్ ప్రదర్శన కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్ డేర్ డెవిల్స్ బృందం చేసిన మోటార్ సైకిల్ ప్రదర్శన, యోగా ప్రదర్శనతో సహా అనేక నిర్మాణాలు ప్రేక్షకులను పులకింపజేశాయి. శౌర్యం, కళ. సంస్కృతి, క్రీడలు, ఆవిష్కరణలు, సామాజిక సేవ రంగాలలో అత్యుత్తమ విజయాలు

(మిగతా 2లో)

## 3డీ ఇమేజీతో శ్రీవారి ఆభరణాల ప్రదర్శన



**తిరుపతి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం ఆవరణలో కార్యనిర్వాహణాధికారి ఏవీ ధర్మారెడ్డి..జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. టీటీడీ భద్రత, విజిలెన్స్ పరేడ్ లో పాల్గొన్నారు. విజిలెన్స్ చీఫ్ విశ్వనాథం- ఈ పరేడ్ కమాండర్‌గా వ్యవహరించారు. ఈఓ ప్రసంగించారు. శ్రీవారి దర్శనానికి తిరుమలకు వచ్చే కోట్లాదిమంది భక్తుల కోసం తీసుకుంటోన్న చర్యలను వివరించారు.

జీయంగార్లు, ఇతర ప్రముఖ ఆగమశాస్త్ర పండితుల సలహాలకు అనుగుణంగా తిరుమలతోపాటు తమ ఆధీనంలో ఉన్న అన్ని ఆలయాల్లోనూ నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా జనవరి 2 నుండి 11వ తేదీ వరకు 10 రోజుల పాటు 6.06 లక్షల మంది భక్తులకు ఉత్తరద్వారం గుండా స్వామివారి దర్శనభాగ్యాన్ని కల్పించామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 197 ఎస్సీ, ఎస్టీ, బీసీ గ్రామాల నుంచి 9,700 మందికి దర్శనాన్ని కల్పించామని, వారికి ఉచిత రవాణా, వసతి, ఆహారం అందించామని అన్నారు.

సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లు శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వచ్చే భక్తులు క్యూ లైన్లలో కిలోమీటర్ల దూరం చలిలో వేచి ఉండే ఇబ్బంది లేకుండా తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం కాంప్లెక్స్, గోవిందరాజస్వామి సత్రాల వద్ద నవంబరు 1 నుంచి సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లను జారీ చేస్తోన్నామని, దీనివల్ల భక్తులు తిరుపతిలో టోకెన్ తీసుకుని వారికి కేటాయించిన సమయానికి తిరుమలకు చేరుకుని, శ్రీవారి దర్శనం చేసుకుంటోన్నారని చెప్పారు.

రథసప్తమికి విస్తృత ఏర్పాట్లు : ఎల్లుండి తిరుమల శ్రీవారి ఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని ఘనంగా

(మిగతా 2లో)

## వైభవంగా శ్రీ జ్ఞాన సరస్వతి మహాయజ్ఞం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వకళాపరిషత్ మైదానంలో శ్రీ పంచమి సందర్భంగా ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీ శ్రీనివాసానంద సరస్వతి స్వామి వారి సారధ్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై శ్రీ సరస్వతి అమ్మవారి మూర్తిని ఏర్పాటు చేసి 18 మంది అర్చకులు మంగళధ్వని వేదమంత్రములతో వేదిక సాంప్రదాయ రీతిలో 108 హోమగుండములతో పిల్లలకు అక్షరాభ్యాసము విద్యార్థులకు శ్రీ జ్ఞాన సరస్వతి మహాయజ్ఞము కన్నుల పండుగగా నిర్వహింప చేశారు క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు తన ప్రవచనంతో సరస్వతి అమ్మవారి విశిష్టతను ఎందరో విద్యావేత్తల త్యాగఫలాలను వివరించారు విద్యార్థులు చక్కని ఆహారం తీసుకుంటూ క్రమశిక్షణతో చదువుకొని సంస్కారవంతులుగా ఎదగాలని పిలుపునిచ్చారు పిల్లలను ఉత్తములుగా జ్ఞానవంతులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత తల్లిదండ్రుల పైనే ఉందని అన్నారు శ్రీ శ్రీనివాసానంద సరస్వతి మాట్లాడుతూ విద్యార్థులందరికీ అమ్మవారి అనుగ్రహం పరిపూర్ణ కటాక్షం కలగాలని మంగళాశాసనాలు కృపచేశారు కార్యక్రమంలో ఏయు విసి ఆచార్య పీవీజిడి ప్రసాదరెడ్డి ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ గోగులసువర్ణ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎమ్ వి రాజశేఖర్ కురిచేటి శ్రీరామచంద్రమూర్తి , డివిఎస్ వర్మ , మద్దుల రాంజీ , సింహాచలంట్రస్టీ వంకాయల సాయినిర్మల వాసవి సంఘాల ప్రతినిధులు వివిధ ఆధ్యాత్మిక, ధార్మిక స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు నగర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో పతాకావిష్కరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విశాఖపట్నం పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం పోలీస్ కమీషనర్ సి.హెచ్.శ్రీకాంత్ తో కలిసి పరేడ్ ను వీక్షించి సాయుధ దళాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ వివరించారు. తదుపరి వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలను తిలకించారు. అదే విధంగా వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులతో ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించిన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులకు మెమొంటోలను బహుకరించారు. విధి నిర్వహణలో

(మిగతా 2లో)

## రాజధానిగా అమరావతిపై సుప్రీంకోర్టులో..: మరో కీలక పిటీషన్ దాఖలు..!



**అమరావతి/న్యూఢిల్లీ:** రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని మాత్రమే కొనసాగించాలంటూ దాఖలైన పిటీషన్లు ప్రస్తుతం దేశ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ దశలో ఉన్నాయి. అమరావతిని ఆరు నెలల్లోగా అభివృద్ధి చేయాలంటూ ఏపీ హైకోర్టు దాఖలు చేసిన ఆదేశాలపై ఇదివరకే సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ పిటీషన్లపై తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 31వ తేదీన చేపట్టనుంది. ప్రస్తుతం అందరి దృష్టి దీని మీదే నిలిచింది.

జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ బీవీ నాగరత్నతో కూడిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం సమక్షానికి వచ్చింది ఈ పిటీషన్. ప్రభుత్వం, పిటీషనర్ల తరఫున సీనియర్ అడ్వొకేట్లు కేకే వేణుగోపాల్, శ్యామ్ దివాన్ తమ వాదనలను వినిపించారు. విచారణ సందర్భంగా న్యాయమూర్తులు పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధిని ఒకేచోట కేంద్రీకరించడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఏ రాష్ట్రమైనా సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే అధికారం, అభివృద్ధిని వికేంద్రీకరించాల్సిన అవసరమని వ్యాఖ్యానించారు.

రాజధాని ఎక్కడ నిర్మించాలనే విషయాన్ని నిర్ధారించడానికి న్యాయస్థానాలేమీ టౌన్ ప్లానింగ్ ఆఫీసులు కావంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక రాజధాని నగరాన్ని

(మిగతా 2లో)

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ
వధూవరుల వివాహ పరిచయ వేదిక
తేదీ:29 జనవరి 2023
ఉదయం 8గంటల నుండి.
వేదిక: సంస్కృత పాఠశాల
శాఖ వీధి, గూడ్స్ షెడ్ వద్ద , అనకాపల్లి, అనకాపల్లి జిల్లా.
అన్ని వయసుల వారికి తగిన
సుమారు 500మంది వధూవరుల వివరములు కలవు.
ఒక సారి రిజిస్ట్రేషన్ చేయండి
వివాహం కుదిరేవరకు సేవలు పొందండి.
ఆరేళ్ళలో 1200 పైగా వివాహాలు జరిగిన విజయవంతమైన వివాహ వేదిక
జనహిత మ్యాట్రిమోనీ
విశాఖపట్నం.
ఫోన్లు: అమలాపురం: 85558 06336 హరి.
విశాఖపట్నం: 9393949345,
కాకినాడ: 99494 13661 కె.బి. రామారావు &
7013128088. ఆర్‌విటి సత్యనారాయణ
విశాఖపట్నం ఆఫీస్
విశాలాక్షి: 7382962196
8054841293 కె.వి.శర్మ

## (మొదటి పేజీ తరువాయిలు)

### రంగరంగ వైభవంగా గణతంత్ర వేడుకలు

సాధించినందుకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాన్ని అందుకున్న 11 మంది పిల్లలు కూడా కవాతులో భాగమయ్యారు.

వైమానిక ప్రదర్శనలు: వారికి ప్రత్యేక ఆహ్వానాలు గ్రాండ్ ఫినాలే ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్లైపాస్ట్, త్రివిధ దళాలకు చెందిన విమానాలు పాల్గొన్నాయి. వైమానిక ప్రదర్శనలో భారతీయ వైమానిక దళంలో సేవలో ఉన్న అత్యంత ఆధునిక 45 విమానాలు పాల్గొన్నాయి. అయితే పొగమంచు కారణంగా విమానం చాలా మందికి స్పష్టంగా కనిపించలేదు. దేశం కొత్త రాఫెల్ యుద్ధ విమానం ముగింపు వర్టికల్ చార్లీ విన్యాసాన్ని ప్రదర్శించింది. గత రెండేళ్లలో రాఫెల్ కవాతులో భాగమైనప్పటికీ, ఫ్లీట్‌లో పావువంతు - తొమ్మిది విమానాలు - ఫ్లైపాస్ట్‌లో పాల్గొనడం ఇదే మొదటిసారి. కాగా, ఈ సంవత్సరం సెంట్రల్ విస్టా, కర్తవ్య మార్గం, కొత్త పార్లమెంట్ భవనం, పాలు, కూరగాయల వ్యాపారులు, వీధి వ్యాపారుల నిర్మాణంలో పాల్గొన్న వ్యక్తులకు ఆహ్వానాలు పంపబడ్డాయి. వారికి గ్యాలరీలలో ప్రముఖ స్థానం ఇచ్చారు.

### 3డీ ఇమేజీతో శ్రీవారి ఆభరణాల ప్రదర్శన

నిర్వహించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేశామని ధర్మారెడ్డి పేర్కొన్నారు. మలయప్పస్వామివారు ఒకేరోజు సూర్యప్రభ, చిన్నశేష, గరుడ, హనుమంత, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలపై ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిస్తారని వివరించారు. వాహనసేవలను వీక్షించడానికి తిరుమాడ వీధుల్లోని గ్యాలరీల్లో వేచి ఉండే భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు, కాఫీ, టీ, పాలు అందించనున్నామని తెలిపారు.

ఆస్తులపై శ్వేత పత్రం.. పారదర్శకంగా పరిపాలనను అందించడంలో భాగంగా శ్రీవారి ఆస్తులపై శ్వేతపత్రాలను విడుదల చేస్తోన్నామని ధర్మారెడ్డి చెప్పారు. గత ఏడాది సెప్టెంబరు 24వ తేదీన టీటీడీకి చెందిన 7,123 ఎకరాల్లో ఉన్న 960 ఆస్తులపై శ్వేతపత్రం ప్రకటించామని, దీని తుది జాబితాను తమ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని అన్నారు. గత ఏడాది నవంబరు 5వ తేదీన కూడా టీటీడీకి వివిధ బ్యాంకుల్లో ఉన్న 15,938 కోట్ల రూపాయల నగదు, 10,258 కిలోల బంగారం డిపాజిట్లకు సంబంధించిన శ్వేత పత్రం విడుదల చేశామని చెప్పారు.

ఎస్వీ మ్యూజియం టాటా సంస్థ విరాళంగా అందించిన 120 కోట్ల రూపాయలతో తిరుమలలోని ఎస్వీ మ్యూజియాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేస్తోన్నామని ధర్మారెడ్డి వివరించారు. ఇందులో శ్రీవారి ఆభరణాలను 3-డీ ఇమేజితో ప్రదర్శించనున్నట్లు. తెలిపారు. శ్రీవారి వైభవాన్ని నలుదిశలా వ్యాప్తి చేయడంలో భాగంగా శ్రీవాణి ట్రస్టు నిధులతో రాష్ట్రంలోని 26 జిల్లాలతోపాటు తెలంగాణ, పాండిచ్చేరి, కర్ణాటకల్లో 2,068 ఆలయాల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని పేర్కొన్నారు.

శ్రీవాణి ట్రస్ట్ దాతలకు.. శ్రీవాణి ట్రస్ట్ కింద శ్రీవారికి విరాళాలను అందజేసే దాతలకు తిరుపతి విమానాశ్రయంలో రోజుకు 250 చొప్పున టికెట్లు ఇస్తున్నామని ధర్మారెడ్డి అన్నారు. వారికి తిరుపతిలోని మాధవం సముదాయంలో గదులు కేటాయిస్తున్నామని అన్నారు. తిరుమలలో 7,500 గదులు ఉన్నాయని, ఇందులో రూ.50, రూ.100 అద్దె కలిగిన దాదాపు 5,000 గదులు సామాన్య భక్తులకు కేటాయిస్తున్నామని, వాటి అద్దె పెంచలేదని వివరించారు. రూ.132 కోట్ల రూపాయలతో ఆధునీకరించామని అన్నారు.

### 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో పతాకావిష్కరణ

ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు, పరేడ్ లో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలను అందజేసారు. అనంతరం ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ ను తిలకించి అర్హులైన లబ్ధిదారులకు పరికరాలతో పాటు పి ఎమ్ ఎమ్ ఎస్ వై పథకం క్రింద 18 మంది మత్స్యకారులకు 40శాతం సబ్సిడితో ఐస్ బాక్స్ తో కూడిన ద్విచక్ర వాహనాలను పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో జివియంసి కమిషనర్ పి.రాజాబాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ , డిసిపి సుమిత్ గరుడ్, వివిఎమ్ఆర్డీఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, శాసనమండలి సభ్యులు మాధవ్, వరుదు కళ్యాణి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డీఆర్వో శ్రీనివాసమూర్తి, ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్, ఇతర జిల్లా అధికారులు, అనధికారులు , విద్యార్థులు పాల్గొన్నారు.

### రాజధానిగా అమరావతిపై సుప్రీంకోర్టులో..: మరో కీలక పిటీషన్ దాఖలు..!

ఆరు నెలల్లోగా అభివృద్ధి చేయడం సాధ్యపడుతుందా? అంటూ పిటీషనర్ల తరపు న్యాయవాదిని సూటిగా ప్రశ్నించింది సుప్రీంకోర్టు ధర్మాసనం. ఏపీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై మధ్యంతర స్టే ఇచ్చింది. తదుపరి విచారణను జనవరి 31వ తేదీకి వాయిదా వేసింది సుప్రీంకోర్టు ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం.

ఈ పరిణామాల మధ్య ఇదే అంశంపై తాజాగా మరో పిటీషన్ సుప్రీంకోర్టులో దాఖలైంది. ప్రకాశం జిల్లాకు చెందిన మస్తాన్ వలీ అనే వ్యక్తి దీన్ని దాఖలు చేశారు. ఏపీ రాజధాని నగరాన్ని నిర్ధారించే విషయంలో శివరామకృష్ణన్ కమిటీ చేసిన సిఫారసులను పరిగణనలోకి తీసుకోవాలని, దీన్ని అమలు చేయాలంటూ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన సమయంలో ఏపీ రాజధాని నగరాన్ని నిర్ధారించడానికి అప్పట్లో కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది. అభివృద్ధిని వికేంద్రీకరించాలని, ఒకేచోట రాజధాని నగరం సరైంది కాదంటూ కమిటీ సిఫారసు చేసింది. రాష్ట్ర విభజన తరువాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం ఈ కమిటీ సిఫారసులను ఏ మాత్రం పట్టించుకోలేదు. గుంటూరు-విజయవాడ మధ్య రాజధాని నగరం వద్దని శివరామకృష్ణన్ కమిటీ సూచించినప్పటికీ- దాన్ని పట్టించుకోలేదు. అక్కడే అమరావతిని ప్రకటించారు. ఈ విషయాన్ని కూడా పిటీషన్.. సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే దాఖలైన పిటీషన్లతో కలిపి దీన్ని కూడా విచారణకు స్వీకరించ్చే అవకాశం ఉంది.

# ఎన్టీపీసీ లో74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



పరవాడ, (విశాఖ సమాచారమ్): ఎన్టీపీసీ సింహాద్రి లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, సీనియర్ అధికారుల సమక్షంలో సదన క్రీడా మైదానంలో సంస్థ గ్రూప్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. బాల భవన్, బాలవతిక, బిబిపిఎస్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రశంసనీయమైన ప్రదర్శనలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిజిఎం మాట్లాడుతూ దేశ నిర్మాణానికి స్వాతంత్ర్య సమరయోధుల కృషి గురించి వివరించారు. ఏదైనా ఆర్థిక వ్యవస్థ వృద్ధికి విద్యుత్తు కీలకమైన అంశమని 715444 మెగావాట్ల మొత్తం స్థాపిత సామర్థ్యంతో (జాయింట్ వెంచర్లతో సహా) దేశంలోనే అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి సంస్థ అయిన ఎన్టీపీసీ దేశానికి శక్తిని అందించడంలో పెద్ద బాధ్యతను కలిగి ఉందని అన్నారు. ప్రత్యేక విభాగం, గ్రూప్ జనరల్ మేనేజర్ మెరిటోరియస్ అవార్డులు అన్ని విభాగాల నుండి గత సంవత్సరం అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులకు అందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్ గోవింద రాజన్, జనరల్ మేనేజర్ డి ప్రసాద్, డి ఎల్ సి అధ్యక్షులు అంజు సిన్హా మరియు డిప్యూటీ కమాండర్, సిఐఎస్ఎఫ్ రుమా డి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పరవాడలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



పరవాడ, (విశాఖ సమాచారమ్): స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరికీ హృదయ పూర్వక 74వ గణతంత్ర దినోత్సవ శుభా కాంక్షలు. కులమతాలకు అతీతంగా దేశంలోని అన్ని వర్గాల ప్రజలందరూ కలిసి జరుపుకునే పండుగ గణతంత్ర దినోత్సవం. భారతదేశ ప్రయాణానికి దిక్సూచి అయిన రాజ్యాంగాన్ని బాబా సాహెబ్ అంబేద్కర్ గారి నాయకత్వంలోని కమిటీ 2 సంవత్సరాల 11 నెలల 8 రోజులు శ్రమించి రూపొందించింది.శాంతియుతంగా తెచ్చిన స్వాతంత్ర్య ఫలాలను పరిపాలనలో అమలు చేయాల్సిన బాధ్యతలు, విధులను తెలిపే రాజ్యాంగ అమల్లోకి వచ్చిన రోజు ఈరోజు రాజ్యాంగ ఫలాలను ప్రతి ఒక్కరూ అనుభవించాలి.

రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలంటే పరిపాలన నిస్వార్థంగా, చిత్తశుద్ధితో జరగాలి. రాజ్యాంగ స్ఫూర్తితో, ఫెడరల్ స్ఫూర్తితో ప్రభుత్వాలు పనిచేసినప్పుడే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు సమంగా అందుతాయి అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ హేమసుందరరావు, వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , ఉప సర్పంచ్ బండారు రామారావు , తిక్కవాన్నిపాలెం ఎంపీటీసీ సురాడ బంగారు రాజు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వై.సి.పి నాయకులు కావలి రాజు, వార్డు మెంబెర్ పోతల అప్పలనాయుడు, పైల హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ ఎట్ హెూంకు హాజరైన జగన్



ఏపీలో ప్రతీ ఏటా రిపబ్లిక్ డే సందర్భంగా రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు గవర్నర్ మర్యాదపూర్వకంగా ఇచ్చే ఎట్ హెూం కార్యక్రమం ఈసారి కూడా రాజకీయ విభేదాలకు సాక్షిగా నిలిచింది. ఈ కార్యక్రమానికి రావాలని సీఎం జగన్ తో పాటు విపక్ష నేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు గవర్నర్ హరిచందన్ ఆహ్వానాలు పంపారు. అయితే జగన్ మాత్రమే హాజరయ్యారు.

ఇవాళ సాయంత్రం విజయవాడ రాజ్ భవన్లో నిర్వహించిన గవర్నర్ ఎట్ హెూమ్ కార్యక్రమానికి సీఎం జగన్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఎప్పటిలాగే సీఎం జగన్ తన సతీమణి వైఎస్ భారతితో కలిసి హాజరయ్యారు. గవర్నర్ దంపతులతో కలిసి ఆయన విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్, సీఎం దంపతులు ఆహ్లాదంగా మాట్లాడుకున్నారు.

మరోవైపు గవర్నర్ ఎట్ హెూం కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానం అందినా విపక్ష నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ దూరంగా ఉండిపోయారు. గతేడాది ఎట్ హెూమ్ కార్యక్రమానికి హాజరైన చంద్రబాబు ఈసారి మాత్రం దూరంగా ఉన్నారు. పవన్ కళ్యాణ్ కూడా ఎప్పటిలాగే ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. రేపు తనయుడు నారా లోకేష్ పాదయాత్ర ఏర్పాట్లలో బిజీగా ఉండటం వల్లే చంద్రబాబు గవర్నర్ ఎట్ హెూం కార్యక్రమానికి రాలేదని తెలుస్తోంది. అటు పవన్ కళ్యాణ్ విజయవాడలోనే ఉన్నా గవర్నర్ ఎట్ హెూంకు రాలేదు. దీంతో విపక్ష నేతలు లేకుండానే గవర్నర్ సీఎం జగన్ తో కలిసి ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు.

### పంచాంగం

శుక్రవారం 27-01-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
పుష్య మాసం

| | |
|---|---|
| తిథి | : శు. షష్టి ప. 03.55 |
| నక్షత్రం | : రేవతి రా. 12.38 |
| వర్జ్యం | : ప. 01.04 ల 02.38 వ |




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


### నేడు పరవాడలో అక్కులమ్మ తల్లి తీర్ధ మహెూత్సవం



పరవాడ, (విశాఖ సమాచారమ్): మండల కేంద్రమైన పరవాడలో సిరిపురపు వారి బాల పేరంటాల అక్కులమ్మ తల్లి తీర్థ మహెూత్సవం శుక్రవారం సినిమా హాల్ జంక్షన్ లో వెలసిన అక్కులమ్మ తల్లి ఆలయం వద్ద నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయానికి రంగులు దిద్ది. విద్యుత్ అలంకరణ చేపట్టారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన , సాయంత్రం ఆలయం వద్ద పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ తెలియజేశారు.కావున భక్తులు, ప్రజలు యావన్మంది విచ్చేసి ఈ కార్యక్రమం జయప్రదం చేసి, అన్న సమారాధనలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని కోరుతున్నారు.

### రాక్స్ ఫార్మా క్షయ కుష్టు వ్యాధి నియంత్రణకు రెండు లక్షల పదివేలు విరాళం



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ లో ఉన్న రాక్స్ ఫార్మా కంపెనీ క్షయ కుష్టు వ్యాధి నియంత్రణకు రు"2,10,000 వేల భారీ విరాళాన్ని ప్రకటించింది. దీనికి సంబంధించిన చెక్కును. కంపెనీ హెడ్ జి.ఎస్.ఎన్ రెడ్డి, హెచ్ ఆర్ జి. ఎం. నాగరాజు బుధవారం జిల్లా కుష్టు నియంత్రణ అధికారి డాక్టర్ పుర్నెంద్ర బాబుకు అందజేశారు . ఈ సందర్భంగా పూర్ణేంద్ర బాబు మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రాణాంతకమైన క్షయ కుష్టు వ్యాధి నియంత్రణకు రాక్స్ ఫార్మా చేస్తున్న కృషిని కొనియాడారు.

### ఓటర్ చైతన్య మహాసభ కార్యక్రమ వివరాలు

ఈరోజు జనవరి 25వ తేదీ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలోని ఎం.వీ.పీ కాలనీ లోని ఏ.ఎస్. రాజా గ్రౌండ్స్ లో ఓటర్స్ ఫోరం ఫర్ బెటర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఓటర్ దినోత్సవ కార్యక్రమం లిఓటర్ల చైతన్య మహాసభలి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ జాతీయ అధ్యక్షులు శ్రీ లినూకల సూర్య ప్రకాష్లి గారు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ శ్రీ లిజేడీ లక్ష్మీనారాయణలి గారు విచ్చేశారు. హెచ్ఆర్సీ రాష్ట్ర అధ్యక్షులు మంగయ్య నాయుడు అతిధిగా పాల్గొన్నారు. అదే విధంగా ఓటర్స్ ఫోరమ్ ఫర్ బెటర్ డెమోక్రసీ కార్యదర్శి ఆదిభట్ల భాస్కర్ గారు అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటరుకు ఉండే ప్రత్యేక స్థానం నిలబెట్టుకోవాలంటే విద్యావంతులు ఉద్యోగులు విధిగా ఓటు వేయాలని, రాజకీయాలను కుళ్ళు గా భావించకుండా విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఏ సంస్థ అయినా ప్రారంభంలో చిన్నగానే ఉంటుందని పట్టుదలతో పని చేసినప్పుడు అది విశాలంగా విస్తృతంగా వృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

# గుజరాత్ అల్లర్లపై ప్రధాని మోదీకి అమెరికా షాక్..!



ప్రధాని మోదీ కేంద్రంగా అప్పటి గుజరాత్ అల్లర్ల పై ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ బీబీసీ విడుదల చేసిన డాక్యుమెంటరీ వివాదాస్పదంగా మారుతోంది. భారత్‌లో మాత్రం అన్ని సోషల్ మీడియా సైట్ల నుంచి ఈ డాక్యుమెంట్‌ను తొలగించాలంటూ కేంద్ర ప్రభుత్వం హుకూం జారీ చేసింది. తాజాగా బీబీసీకి మద్దతుగా అమెరికా నిలిచింది. ప్రపంచంలో ఏ మూలనైనా సరే పత్రికా స్వేచ్ఛను అమెరికా గౌరవిస్తుందని పేర్కొంది. ప్రజాస్వామ్య దేశంలో భావప్రకటన స్వేచ్ఛకు ప్రాముఖ్యత ఇవ్వాలని వెల్లడించింది.

పత్రికా స్వేచ్ఛను గౌరవిస్తాం బుధవారం రోజున మీడియాతో మాట్లాడిన నెడ్ ప్రైస్ అనే ప్రతినిధి ప్రపంచ వ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛను గౌరవిస్తామని చెప్పారు. ప్రజాస్వామ్య విలువలైన భావప్రకటన స్వేచ్ఛ, మత స్వేచ్ఛలకు తమ మద్దతు ఉంటుందని ప్రజా స్వామ్యాన్ని ఇవి బలోపేతం చేస్తాయని తాము బలంగా నమ్ముతామని చెప్పారు. కేవలం ఈ విలువల ఆధారంగానే ఇతర దేశాలతో సత్సంబంధాలు కొనసాగుతున్నాయని ఆయన ఉటంకించారు. ఇందుకు భారత్ మినహాయింపు కాదని చెప్పుకొచ్చారు. అమెరికా భారత్ మధ్య రాజకీయ, ఆర్థిక, ప్రజానుబంధాలు కొనసాగుతున్నాయంటే ఇందుకు కారణం ఇరు దేశాలు ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తాయి కాబట్టే అని అన్నారు. ఇదిలా ఉంటే బీబీసీ డాక్యుమెంటరీ గురించి తనకు తెలియదని అయితే భారత్ అమెరికా దేశాలు ప్రజాస్వామ్య దేశాలు కాబట్టి ప్రజాస్వామ్య విలువలకు భంగం కలగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని మాత్రమే తాను చెబుతున్నట్లు ప్రైస్ చెప్పారు. ప్రజాస్వామ్య దేశాలు ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడుస్తున్నట్లు తమ దృష్టికి వస్తే కచ్చితంగా వాటిపై నిలదీశామని ప్రైస్ చెప్పుకొచ్చారు.

ప్రధాని మోదీకి మద్దతుగా యూకే ప్రధాని రిషి సునాక్ గతవారం యూకే ప్రధాని రిషి సునాక్ ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతుగా నిలుస్తూ మాట్లాడారు. అదే సమయంలో బీబీసీ డాక్యుమెంటరీ గురించి ఇసుమంతైనా మాట్లాడలేదు.అంతేకాదు బీబీసీ డాక్యుమెంటరీలో గుజరాత్ అల్లర్లకు ప్రధాని మోదీ కారణం అని చెప్పిన డాక్యుమెంటరీతో తాను అంగీకరించబోనని సునాక్ స్పష్టం చేశారు. మోదీ క్యారెక్టర్ అలాంటిది కాదన్నది తన దృఢమైన భావన అని చెప్పుకొచ్చారు. యూకే పార్లమెంటులో బీబీసీ డాక్యుమెంటరీ పై చర్చ జరిగింది. ఆ సమయంలో పాకిస్తాన్ సంతతి ఎంపీ ఇమ్రాన్ హుస్సేన్ గుజరాత్ అల్లర్ల పై ప్రస్తావించిన సందర్భంలో యూకే ప్రధాని రిషి సునాక్ పై విధంగా స్పందించారు.

మోదీ ఇమేజ్‌ను కావాలనే డ్యామేజ్ చేస్తున్నారు అంతకుముందు బీబీసీ 2002 గుజరాత్ అల్లర్లపై రెండు భాగాలున్న డాక్యుమెంటరీని విడుదల చేసింది. గుజరాత్ అల్లర్ల సమయంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రస్తుత ప్రధాని మోదీ ఉన్నారు. అల్లర్లకు ప్రధాన కారణం మోదీనే అని చెబుతూ ఈ డాక్యుమెంటరీని విడుదల చేసింది. ఇక ఈ డాక్యుమెంటరీ విడుదల కాగానే వివాదాలకు దారి తీసింది. వెంటనే అలర్ట్ అయిన కేంద్ర ప్రభుత్వం బీబీసీ సిరీస్ భారత్‌లో స్క్రీనింగ్ కాకుండా ఆదేశాలు జారీ చేసింది. సోషల్ మీడియాలో అప్పటికే వైరల్ అయిన వీడియోలను నిలిపివేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. కేవలం ప్రధాని మోదీ ఇమేజ్‌ను డ్యామేజ్ చేయాలన్న లక్ష్యంతో ఈ వీడియోను బీబీసీ విడుదల చేయడం జరిగిందని విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది. భారత్‌లో ఈ డాక్యుమెంటరీపై నిషేధం విధిస్తున్నామని చెబుతూ ఇంతకంటే ఎక్కువగా మాట్లాడేందుకు ఏమీ లేదని తేల్చి చెప్పింది. మొత్తానికి ప్రధాని మోదీని టార్గెట్ చేస్తూ బీబీసీ విడుదల చేసిన డాక్యుమెంటరీ ప్రతిపక్షాలకు ప్రధాన అస్త్రంగా మారిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

వి-శాఖ సమాచారమ్

శుక్రవారం 27-01-2023

# దేశభక్తి

1983లో ఆ కుర్రాడు పదో తరగతి పరీక్ష వ్రాశాడు. స్టేట్ ఫస్ట్....!
1985 లో ఇంటర్మీడియట్ పరీక్ష ... స్టేట్ ఫస్ట్....!
ఐఐటి ఎంట్రన్స్ పరీక్ష వ్రాస్తే ...మళ్లీ స్టేట్ ఫస్ట్....!
1989 లో చెన్నై ఐఐటీ నుంచి
కంప్యూటర్ సైన్సు కోర్సు పూర్తిచేశాడు... బ్యాచ్ ఫస్ట్.....!
అదే ఏడాది 'GATE' పరీక్ష... మళ్లీ ఫస్ట్ ర్యాంక్....!
ఐఏఎస్ పరీక్ష వ్రాశాడు... మళ్లీ ఫస్ట్ ర్యాంక్....!
ఐఏఎస్ శిక్షణలో.... మరోసారి ఫస్ట్....!
ఇన్నేసి ఫస్టులు వచ్చిన వ్యక్తిని అమెరికా ఎర్రతివాచీ పరిచి,
గ్రీన్ కార్డు వీసాఇచ్చి, పచ్చజెండా ఊపి మరీ
మాసెసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో
చేరమని సీటు ఇచ్చింది!
మరి.... మామూలు వాడైతే ఎగిరి గంతేసేవాడే!
మనవాడు మాత్రం 'నా చదువుకు నాప్రభుత్వం డబ్బు ఖర్చు చేసింది. ప్రభుత్వం డబ్బంటే ప్రజల డబ్బు!
ప్రజలడబ్బంటే పేదల చెమట... వాళ్ల రక్తం...
వారు కొనే వస్తువులపైన, వేసుకునే బట్టలపైనా,
చెల్లించే బస్సు టికెట్టుపైనా కట్టిన పన్నులే..... తనను చదివించాయి!'
'అలాంటిది ఆ పేదల స్వేదాన్ని...,
జీవన వేదాన్ని వదిలి అమెరికా వెళ్లడం ఏమిటి' అనుకున్నాడు.
ఇక్కడే ఉండి ఐఏఎస్ పరీక్ష వ్రాసి ఐఏఎస్ అయ్యాడు.
చిన్నప్పటినుంచీ నేర్చుకున్న విలువలు పేదల పట్ల ప్రేమ,
ఏదో చేయాలన్న తపన...
వీటన్నిటికీ సరిపోయే ఉద్యోగం వచ్చిందనుకున్నాడు.
అతని పేరే-రాజు నారాయణ స్వామి" కేరళలోని పాల్ఘాట్ కి చెందిన వాడు.
అయితే అసలు చిక్కులు అక్కడ్నించే మొదలయ్యాయి.
ప్రతి చోటా అవినీతి అధికారులు, మంత్రులు, స్వార్థపరులు రాజ్యమేలడం కనిపించింది!
ఎక్కడికక్కడ పోరాటం చేయాల్సి వచ్చింది.
ఒక చోట ఒక మెడికల్ కాలేజీ లోని
వ్యర్థజలాలు రైతుల పొలాల్లోకి వెళ్తుంటే'అడ్డుకున్నాడు
రాజు నారాయణస్వామి.
మరుక్షణమే ఆయనకు ట్రాన్స్ ఫర్ ఆర్డర్ వచ్చింది.
ఆ తరువాత తన మామగారు రోడ్డును బ్లాక్ చేస్తూ
భవనం కట్టుకున్నాడు. "నా అల్లుడు కలెక్టర్..., నన్నేం చేయలేరు" అనుకున్నాడు.
మన కలెక్టర్ గారు ఆభవనాన్ని కూల్చి వేయించారు.
కోపంతో మామభగ్గుమన్నాడు.
భర్త మీద అలిగిన భార్య రాజు నారాయణ స్వామిని వదిలివెళ్లిపోయింది.
ఆ తరువాత రాజునారాయణస్వామి పన్నులు ఎగవేసిన
ఒక లిక్కర్ డాన్ ఇంటిపై సోదాలు జరిపించాడు.
ఆ లిక్కర్ డాన్ గారికి మద్దతుగా ఏకంగా ఒక మంత్రిగారే ఫోన్ చేశారు.
కలెక్టర్ గారు అవినీతిపై పోరాటంలో రాజీ లేదన్నాడు.
అంతే ...!మళ్లీ ట్రాన్స్ ఫర్... మళ్లీ కొత్త ఊరు... కొత్త పని...!
కొత్త చోట వానాకాలానికి ముందు మట్టితో
చెరువులకు, నదులకు గట్లు వేయడం,
బిల్లులు వసూలుచేసుకోవడం ఆ తరువాత వానలు పడటం...
వానకి గట్టు కొట్టుకుపోవడం....
మళ్లీ టెండర్లు... మళ్లీ పనులు...
మళ్లీ బిల్లులు... మళ్లీ వానలు...ఇదే తంతు కొనసాగేది.
రాజు నారాయణ స్వామి.... దీన్ని అడ్డుకున్నారు.
'వానాకాలం అయ్యాక, కట్టలు నిలిస్తేనే బిల్లులు.... ఇచ్చేది ' అన్నాడు. మంత్రులు మళ్లీ ఫోన్లు చేసి బెదిరించారు.
మన కలెక్టర్ గారు ససేమిరా అన్నారు.
అంతే..! మళ్లీ పాత కథ పునరావృతం అయింది.
చివరికి ఎక్కడ వేసినా ఈయనతో ఇబ్బందేనని
అప్పటి కేరళ వామపక్ష ముఖ్యమంత్రి 'అచ్యుతా నందన్'
మన రాజునారాయణస్వామిని ఎలాంటి
ప్రాధాన్యతాలేని ఓ విభాగంలో పారేశారు.
చివరికి ఆయన నిజాయితీని, పని పట్ల ఆయన శ్రద్ధను చూసి 'ఐక్యరాజ్య సమితి' నుంచి ప్రత్యేకంగా ఆహ్వానం వచ్చింది. 'మాదగ్గర పనిచేయండి' అని కోరుతూ పిలువు వచ్చింది.
ఒక నిజాయితీపరుడైన ఐఏఎస్ అధికారి
ఈ వ్యవస్థలో ఇమడలేక, అవినీతితో రాజీ పడలేక
ఎక్కడో ప్యారిస్ లో పనిచేయడానికి వెళ్లిపోవడానికిసిద్ధమయ్యాడు!
రాజు నారాయణ స్వామి మామూలు వ్యక్తి కాదు.
ఆయన 23 పుస్తకాలు వ్రాశారు.
వాటికి చాలా ప్రజాదరణ వచ్చింది.
ఆయన వ్రాసిన నవలకు 'సాహిత్య ఎకాడెమీ' అవార్డు కూడా వచ్చింది.
ఆయన వ్రాసిన నవలల్లో హీరో అన్యాయంపై
విజయం సాధించి ఉండొచ్చు. కానీ
నిజజీవితంలో హీరో అయిన రాజు నారాయణస్వామి"
మాత్రం పోరాడలేక అలసి దేశాన్నే వదలాల్సి వచ్చింది.
రాజు నారాయణ స్వామి ... ...... ఈ ఘనతవహించిన భారతదేశంలో ఒక ఫెయిల్యూర్ స్టోరీగా మిగిలి పోయాడు" అని వ్రాయడం ఎవరికి ఇష్టం.. ?
కానీ కొన్ని కొన్ని జాడ్యాలు దేశాన్ని వదలాలంటే.. కొందరి చరిత్రలు అలా ఒక చరిత్రగా మిగులకూడదు.

# ఢిల్లీలో ప్రభల తీర్థం- కోనసీమ సంస్కృతికి అద్దం పట్టేలా..!



అమరావతి: దేశ 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఢిల్లీలో కన్నుల పండువగా జరిగాయి. ఈ ఉదయం ఆరంభమైన ఈ వేడుకలు మధ్యాహ్నం వరకు కొనసాగాయి. జాతీయ గీతాలాపనతో ముగిశాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కర్తవ్య పథ్ వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా ఎల్-సిసి ఈ ఏడాది రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్రమంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.పరాక్రమ దివస్ గా.. ఈ ఏడాది పరాక్రమ్ దివస్‌గా ఈ వేడుకలను జరుపుకొంది దేశం. స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ జన్మదినమైన 23వ తేదీన పరాక్రమ్ దివస్ వేడుకలు ఆరంభం అయ్యాయి. వారం రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ నెల 30వ తేదీన అమరవీరుల దినోత్సవంగా జరుపుకోనున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము- దేశ ప్రజలను ఉద్దేశించి బుధవారమే ప్రసంగించారు. ప్రపంచంలోనే అయిదవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఆవిర్భవించిందని అన్నారు.సత్తా చాటిన ఆర్మీ.. ఈ రిపబ్లిక్ డే పరేడ్ లో- దేశ సైనిక పరాక్రమం సుస్పష్టమైంది. పరాక్రమ్ దివస్ నేపథ్యంలో త్రివిధ దళాలు తమ శక్తి సామర్థ్యాలను చాటాయి. ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో రూపొందించిన 105 ఎంఎం లైట్ ఫీల్డ్ స్వదేశీ గన్స్ తో సెల్యూట్ చేశారు. ఈ తరహా గన్ రిపబ్లిక్ పరేడ్ లో పాల్గొనడం ఇదే తొలిసారి. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన అగ్నిపథ్ కింద నియమించిన అగ్నివీరులు మొదటిసారిగా కవాతులో భాగమయ్యారు.

# సన్నాసి మాటలొద్దు-పవన్ కు బొత్స హెచ్చరిక- ధర్మాన వ్యాఖ్యల అంతరార్థం ఇదే



ఏపీలో వైసీపీ సర్కార్ పై రిపబ్లిక్ డే సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన విమర్శలపై విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఇవాళ కౌంటర్ ఇచ్చారు. అన్నీ ఉన్నది అణిగిమణిగి ఉంటుంది, ఏమీ లేనిది ఎగిరెగిరి పడుతుంటదని బొత్స వ్యాఖ్యానించారు. సంప్రదాయాలు, చట్టాలు తెలిసిన వారికి అలాంటి ఆలోచనలు రావన్నారు. అవేమీ లేవు కాబట్టే ఎగిరెగిరి పడుతున్నాడని పవన్ ను ఉద్దేశించి విమర్శించారు. వాళ్లను కొడతా వీళ్లను కొడతా అంటే చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. వైసీపీ సర్కార్ రాజ్యాంగం, చట్టబద్ధంగా ఐదు కోట్ల మంది ప్రయోజనాల కోసం 26 జిల్లాల అభివృద్ధి కోసం ముందుకెళ్తోందన్నారు. నీకేంటి బాధ అని పవన్ ను బొత్స ప్రశ్నించారు.తనకే అన్నీ తెలుసన్నట్లు పవన్ మాట్లాడుతున్నారని, ప్రజలు నమ్ముతారని, అమాయకులని అనుకుంటున్నారేమో అని బొత్స ఆక్షేపించారు.

ఏదో ఒక అంశాన్ని తీసుకుని పవన్ క్లారిటీగా మాట్లాడాలని, అన్నీ అంశాల్ని కలిపేసి తీవ్రవాది అయిపోతే, ఎవర్నో కొట్టేస్తానని మాట్లాడటం సరికాదని బొత్స అన్నారు. ఎదురుగా కుర్రాళ్లను పెట్టుకుని చప్పట్లు కొట్టించుకుంటే అయిపోతుందా అని అడిగారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి భాష మంచిదా అని ప్రశ్నించారు. సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని నిలదీశారు. కేఏ పాల్ కూ, పవన్ కూ తనకు తేడా కనిపించడం లేదన్నారు. ఆయన కూడా కారు దిగిపోయి ఏవేవో మాట్లాడుకుంటూ వెళ్లిపోతుంటారని, పవన్ కూడా కాస్త డబ్బులు ఎక్కువ ఉన్నాయి కాబట్టి ఎక్కువగా హంగామా చేస్తుండ వచ్చని బొత్స వ్యంగాస్త్రాలు సంధించారు. దేశంలో చట్టబద్ధంగా ఏ కార్యక్రమమైనా చేసే హక్కు అందరికీ ఉందన్నారు. వారాహి తిప్పుకుంటానంటే ఎవరు అడ్డుపడ్డారని బొత్స ప్రశ్నించారు. ఇలాంటి వాళ్లను చూస్తుంటే రాజకీయాల్లో ఎందుకు ఉన్నామని అనిపిస్తోందన్నారు.

తాము మూడు రాష్ట్రాలు అనలేదని, మూడు రాజధానులు మాత్రమే అన్నామని బొత్స తెలిపారు. విశాఖ కార్యనిర్వాహక రాజధాని పెడితే చంద్రబాబు, మీరు అడ్డుపడుతుంటే బాధతోనే ధర్మాన ఆ వ్యాఖ్యలు చేశారన్నారు. వికేంద్రీకరణ తమ విధానమన్నారు. ధర్మాన చెప్పిన సందర్భాన్ని తీసుకోవాలని పవన్ కు సూచించారు. భూముల్ని, ఆస్తుల్ని కాపాడుకోవడానికి అమరావతి అంటున్నారని, తాము మాత్రం వెనుకబడిన ప్రాంతాల్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. పవన్ కు సినిమాల్లో ఎంతోమంది రైటర్లు ఉన్నారని, నిర్మాణాత్మకంగా వారితో సందేశాలు తయారు చేయించుకుని ఇచ్చుకోవచ్చుగా అని బొత్స సూచించారు. నిర్మాణాత్మకంగా ఏదైనా మాట్లాడితే ప్రయోజనం ఉంటుందన్నారు. ఉన్నవీ లేనివీ కల్పించుకుంటూ ఏదేదో మాట్లాడుతున్నారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి మాకు తెలియదా అని ప్రశ్నించారు. విశాఖ ప్రాంతంపై మాకు చిత్తశుద్ధి లేదా మేమేమైనా అమెరికా నుంచి వచ్చామా, మాకంటే ఎక్కువగా మీకు చిత్తశుద్ధి ఉన్నట్లా అని పవన్ ను బొత్స ప్రశ్నించారు.

# ఆర్థిక కార్యాలయంలో హల్వా వేడుక



న్యూఢిల్లీ: కేంద్ర బ్జజెట్‌కు ప్రతి యేటా నిర్వహించే హల్వా వేడుకను ఆర్థిక కార్యాలయంలో గురువారం నిర్వహించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. బడ్జెట్ రూపకల్పనలో భాగస్వాములైన వారందరికీ హల్వా స్వయంగా అందించారు.

బడ్జెట్ తయారీ చివరి దశలో హల్వా వేడుక నిర్వహించడం స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి సంప్రదాయంగా వస్తోంది. అయితే, కరోనా కారణంగా గత బడ్జెట్ సందర్భంగా హల్వా కార్యక్రమం నిర్వహించలేదు. మళ్లీ ఈ సంవత్సరం మాత్రం హల్వా వేడుక జరిగింది.

ఫైనాన్స్ మినిస్ట్రీ కార్యాలయ ఆవరణలో జరిగిన హల్వా వేడుకలో ఆర్థిక మంత్రితో పాటు ఆ శాఖ సహాయ మంత్రి భగవత్ కిషన్ రావ్, ఫైనాన్స్ మినిస్ట్రీకి చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

బడ్జెట్ 2023కి సంబంధించిన పత్రాల సంకలనం ప్రారంభానికి గుర్తుగా గురువారం నార్త్ బ్లాక్‌లో సాంప్రదాయ 'హల్వా వేడుక' జరిగింది. ఈ వేడుకకు హాజరైన ఆర్థిక మంత్రి నిరమలా సీతారామన్ ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్ గోప్యతను కాపాడేందుకు, బడ్జెట్‌ను రూపొందించడంలో అధికారుల "లాక్-ఇన్" ఉంది. ఈ అధికారులు, సిబ్బంది పార్లమెంటులో బడ్జెట్‌ను సమర్పించిన తర్వాత మాత్రమే నార్త్ బ్లాక్ నుంచి బయటకు వస్తారు.

ఆర్థిక శాఖ సహాయ మంత్రులు భగవత్ కిషన్‌రావ్ కరద్, పంకజ్ చౌదరి, ఆర్థిక కార్యదర్శి టీవీ సోమనాథన్, ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అజయ్ సేథ్, దీపం కార్యదర్శి తుహిన్ కాంత పాండే, రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా, ప్రధాన ఆర్థిక సలహాదారు (సీఈఏ) అనంత వీ నాగేశ్వరన్, సీబీఐసీ చైర్మన్ వివేక్ జోహ్రీ, బడ్జెట్ తయారీ. సంకలన ప్రక్రియలో పాల్గొన్న ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఇతర అధికారులు, సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని అధికారిక ప్రకటన తెలిపింది. గత రెండు బడ్జెట్‌ల మాదిరిగానే, కేంద్ర బడ్జెట్ 2023-24 కూడా పేపర్‌లెస్ రూపంలో పంపిణీ చేస్తున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఫిబ్రవరి 1, 2023న పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం పూర్తయిన తర్వాత బడ్జెట్ పత్రాలు ఆండ్రాయిడ్, యాపిల్ ఓఎస్ ప్లాట్‌ఫామ్‌లలో "యూనియన్ బడ్జెట్ మొబైల్ యాప్"లో అందుబాటులో ఉంటాయి. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2023-24) వార్షిక బడ్జెట్‌ను సిద్ధం చేయడానికి అధికారిక కసరత్తు అక్టోబర్ 10న ప్రారంభమైంది.

# భారత్ బయోటెక్ చుక్కలమందు 'ఇన్‌కోవాక్' విడుదల



**ఢిల్లీ:** కొవిడ్-19 నివారణకు భారత్ బయోటెక్ తయారు చేసిన నాసికా టీకా 'ఇన్‌కొవాక్ 'ను కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, కేంద్ర శాస్త్రసాంకేతికశాఖ మంత్రి జితేంద్ర సింగ్ గురువారం అధికారికంగా విడుదల చేశారు. ముక్కు ద్వారా వేసే ఈ చుక్కల మందును వాషింగ్టన్ యూనివర్సిటీ- సెయింట్ లూయిస్ సహకారంతో భారత్ బయోటెక్ అభివృద్ధి చేసింది. కరోనాకు ఇది ప్రపంచంలోనే తొలి నాసికా టీకా. 18 ఏళ్లు దాటిన వారికి దీన్ని రెండు ప్రాథమిక డోసులుగా, బూస్టర్ డోసుగానూ వినియోగించవచ్చు. ఈ కార్యక్రమంలో భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్ల, సంస్థ జాయింట్ ఎండీ సుచిత్ర ఎల్ల.. తదితరులు పాల్గొన్నారు.

'ఇన్‌కొవాక్' ఇప్పటికే కొవిన్ పోర్టల్‌లో అందుబాటులోకి వచ్చింది. ప్రైవేటుకు ఒక డోసు ధర రూ.800(జీఎస్‌టీ అదనం) కాగా, ప్రభుత్వాలకు రూ.325(జీఎస్‌టీ అదనం)కు అందించనున్నట్లు భారత్ బయోటెక్ ఇటీవల వెల్లడించింది. ఈ వారం నుంచే ఈ టీకా మార్కెట్లో అందుబాటులోకి వస్తుందని తెలిపింది. 'ఇన్‌కొవాక్ వల్ల టీకా ఇవ్వడం, రవాణా, నిల్వ ఎంతో సులువవుతుంది. ఈ టీకాను అధికంగా ఉత్పత్తి చేసే అవకాశమూ ఉంటుంది. తద్వారా మహమ్మారిపై పోరాటానికి మరొక పదునైన అస్త్రం లభించినట్లయింది' అని డాక్టర్ కృష్ణ ఎల్ల గత వారం వెల్లడించిన విషయం తెలిసిందే.

# గన్నవరం ఎయిర్ పోర్ట్‌లో కొత్త విధానం





న్యూఢిల్లీ: విజయవాడ గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో సరికొత్త విధానం అమలులోకి రానుంది. ప్రయాణికుల సౌకర్యం కోసం ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆ విధానాన్ని దశలవారీగా ప్రవేశపెడుతోంది. ఇదివరకు ఉత్తర ప్రదేశ్ లోని వారణాశి ఎయిర్ పోర్టులో ఈ విధానం పూర్తిస్థాయిలో అమలవుతోంది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇది పాక్షికంగా అందుబాటులోకి వచ్చింది.

వారణాసి విమానాశ్రయంలో డిజి యాత్రను విజయవంతంగా అమలు చేసిన తరువాత మరో మూడు ఎయిర్ పోర్టులను ఏఏఐ ఎంపిక చేసింది. గన్నవరంతో పాటు కోల్ కత, పూణె ఈ జాబితాలో ఉన్నాయి. త్వరలోనే ఈ మూడు చోట్ల డిజి యాత్రను ప్రవేశపెట్టనున్నట్లు ఎఏఐ ఛైర్మన్ సంజీవ్ కుమార్ తెలిపారు.

దేశ రాజధానిలోని ఎఏఐ-ఏటీసీ సర్వీసెస్ బిల్డింగ్ లో 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ప్రసంగించారు. డిజి యాత్ర గురించి వివరించారు. ఈ విధానం కోసం తాము మూడు నాలుగు సంవత్సరాలుగా కష్టపడుతూ వచ్చామని, వారణిశిలో దీన్ని విజయవంతంగా అమలు చేయగలిగామని అన్నారు. ప్రైవేట్ ఆపరేటర్ల సహాయంతో ఓ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రత్యేకంగా ఈ వ్యవస్థను రూపొందించామని వివరించారు. ప్రయాణీకులు విమానాశ్రయానికి వచ్చినప్పుడల్లా రెండు నుంచి మూడు సార్లు భద్రత తనిఖీలను ఎదుర్కోవాల్సి వస్తోందని, చెక్-ఇన్, బోర్డింగ్ గేట్ వద్ద తనిఖీలు ఉంటాయని గుర్తు చేశారు. ప్రయాణికులు తమ గుర్తింపు కార్డులు, బోర్డింగ్ పాసులను చూపించాల్సి ఉంటుందని అన్నారు. డిజి యాత్ర విధానంలో అలాంటివేవీ అవసరం ఉండదని అన్నారు. పేపర్ లెస్ ప్రయాణాన్ని కల్పించడంలో భాగంగా డిజి యాత్రకు శ్రీకారం చుట్టామని సంజీవ్ కుమార్ చెప్పారు. వారణాసి విమానాశ్రయంలో 25 నుంచి 30 శాతం మంది ప్రయాణికులు ఈ సేవను వినియోగించుకుంటోన్నారని పేర్కొన్నారు. డిజి యాత్ర యాప్‌లో వన్-టైమ్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుందని చెప్పారు.

# ఉత్తమ ఆర్టీవో గా వి. జయ ప్రకాష్



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** 74 వ గణతంత్ర వేడుకలు భాగంగా పలు శాఖల అధికారులకు ఉత్తమ అవార్డులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఇందులో భాగంగా గాజువాక ఉత్తమ ఆర్టీవోగా వి. జయ ప్రకాష్ కు ఉత్తమ ఆర్టీవో గా ఎంపిక చేయడం జరిగింది. భాగంగా గురువారం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఆర్టీవో అవార్డును వి జై ప్రకాష్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ మరియు విశాఖ జిల్లా సిపి, రవాణా శాఖ డిటిసి జిల్లాలో పలు ఆర్టీవోలు తదితర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం జరుగలేదు

**అమరావతి:** సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం అంటున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఏ ఆధారాలతో అంటున్నారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. గెస్ట్ ఆర్టిస్ట్‌లా వచ్చి చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్ చదివి వెళ్తారని విమర్శించారు. సబ్‌ప్లాన్ కంటే ఎక్కువగా నిధులు అందిస్తున్నామన్నారు. చంద్రబాబు ఐదేళ్లలో రూ. 33 వేల కోట్లు ఖర్చు చేశారని... జగన్ మూడేళ్లలో రూ. 48 వేల కోట్లు నిధులు ఇచ్చారని చెప్పుకొచ్చారు. పొలిటికల్‌గా, పదవులు పరంగా ఎస్సీ, ఎస్టీలకు జగన్ అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. సకల శాఖల మంత్రి అని పవన్ తనపై విష ప్రచారం చేస్తున్నారన్నారు. టార్గెట్‌గా చేసుకుని ప్రజల్లో ఏదో క్రియేట్ చెయ్యడానికి ఇలా చేస్తున్నారని మండిపడ్డారు. పొత్తుల గురించి పవన్ చెప్పిన మూడు ఆప్షన్స్ నవ్వొస్తోందన్నారు. ఏమీ లేకుండా చంద్రబాబుకి సపోర్టు చెయ్యడం అనే నాలుగో ఆప్షన్ కూడా చెప్పాల్సింది అంటూ ఆయన యెద్దేవా చేశారు.గత రెండు ఎన్నికల మాదిరిగానే ఈసారి కూడా పవన్ రిమోట్ చంద్రబాబు చేతుల్లోనే ఉంటుందన్నారు. లోకేష్ పాదయాత్రను టీడీపీ ఎక్కువగా ఊహించుకుంటోందన్నారు. జగన్ పాదయాత్ర చేసినప్పుడు ఉన్న నిబంధనలే ఇప్పుడు ఉన్నాయని.. జగన్ ఆంక్షలకు లోబడే పాదయాత్ర చేశారని.. ఆంక్షలు పెట్టారని గగ్గోలు పెట్టలేదని గుర్తుచేశారు. కందుకూరు ఘటనతో రోడ్లపై సభలు నిషేధం నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. లోకేష్, పవన్, చంద్రబాబులలో సీఎం అభ్యర్థి ఎవరో ప్రజలకు చెప్పాలన్నారు. వైసీపీ అంటే జగన్.. జగన్ అంటే వైసీపీ అని తాము స్పష్టంగా ఉన్నామని... తమరెందుకు స్పష్టంగా చెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. విడివిడిగా వచ్చినా.. కలిసి వచ్చినా తమకు ఓకే అని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

# గ్రాసిం కెమికల్ సంస్థ పై పోరాటం తప్పదు



బిక్కవోలు, (విశాఖ సమాచారమ్): తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలుమండలం బలభద్రపురంలో నెలకొల్పిన బిర్లా వారి గ్రాసిం సంస్థ వల్ల గ్రామానికి ఒరిగిన ప్రయోజనం శూన్యమని గ్రామ వైస్సార్సీపీ అధ్యక్షుడు, బిక్కవోలు వ్యవసాయ సలహామండలి చైర్మన్ నల్లమిల్లి వెంకటరెడ్డి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

ఈ కెమికల్ సంస్థ ప్రారంభ సమయంలో స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో 70శాతం ఉద్యోగాలు స్థానికులకే అన్న నాటిమాటలు నీటి మూటలయ్యాయని ఆయన విమర్శించారు. జల, వాయు కాలుష్య కారక ఈ రసాయన సంస్థ ఏర్పాటుకు ముందు ఎన్నో నిరసన ఉద్యమాలు జరిగాయని, ఎట్టకేలకు సంస్థ ఏర్పాటుతో ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందన్న భరోసాతో కష్టమో,నష్టమో భరిస్తూ, సంస్థ ఏర్పాటుకు అందరూ సహకరించారని ఆయన చెప్పారు!

అయినా గత రెండు సంవత్సరాలలో 70శాతం ఉద్యోగాల మాట దేవుడెరుగు, కనీసం 5శాతం ఉద్యోగాలు కూడా స్థానికులకు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు.

ఎందరో స్థానిక యువకులు ఉన్నత విద్యార్హతలతో ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే, ఈ సంస్థ ఉన్నతోద్యోగాల విషయాన్ని పక్కన బెడితే, కనీస నాన్ టెక్నికల్ సిబ్బందిని కూడా బీహార్ వంటి పరాయి రాష్ట్రాలనుండి తెచ్చుకోవడం శోచనీయమని ఆయన విమర్శించారు.

ఈ నేపథ్యంలో ఈగ్రాసిం సంస్థలో ఇప్పుడున్న యూనిట్ కు సమాన ఉత్పత్తి సామర్థ్యంతో మరో యూనిట్ మంజూరు అయ్యిందని తెలిసిందని, ఈ రెండో యూనిట్ ఏర్పాటుకు త్వరలో ప్రజాభిప్రాయ సేకరణ జరుగనున్నట్లు తెలిసిందని వెంకటరెడ్డి తెలిపారు!

తగిన కాలుష్య నివారణ చర్యలు చేపట్టనందున మొదటి యూనిట్ వల్ల వాయు కాలుష్యంతో పాటు,భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయన్న భయాందోళనలు గ్రామంలో ఉన్నాయని, అట్లే ఈ పరిశ్రమ కారణంగా గ్రామంలో ఇళ్ళ అద్దెలు, కూరగాయలు, తదితర నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి సామాన్యుల బ్రతుకు దుర్భరమవుతుందని గ్రామ వైసీపీ అధ్యక్షుడు పేర్కొన్నారు!

గ్రాసిం రెండో యూనిట్ కు గ్రామస్తులు సహకరించాలంటే మొదటి యూనిట్ లో స్థానికులకు ఇస్తానన్న 70 శాతం ఉద్యోగాలకు ఇంతవరకు ఎంత శాతం మందికి ఇచ్చారో,ఆఉద్యోగుల పేర్లతో సహా సంస్థ బయట పెట్టాలని, హామీ ప్రకారం మిగిలిన శాతం ఉద్యోగాలు ఎప్పటిలోగా ఇస్తారో గడువు తెలపాలని, అట్లే కాలుష్య నివారణకు తీసుకున్న,తీసుకోవలసిన చర్యలపై గ్రామపంచాయితీకి లిఖిత పూర్వక నివేదిక ఇవ్వాలని గ్రామపంచాయితీ ఉప సర్పంచ్ కూడా అయిన వెంకటరెడ్డి డిమాండ్ చేశారు!

నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించకుండా, ఆయా గ్రామాలకు విరాళాల పేరుతో విధిలించే తాయలాలతో పబ్బం గడిపితే, గ్రాసిం సంస్థతో పోరాటం తప్పదని,ఈ ఉద్యమం వ్యక్తిగత కక్షలకో, సంస్థలో వాటాల కోసమో కాక,మరోస్వార్థప్రయోజనం కోసమో గాక,స్థానిక నిరుద్యోగ యువత ఉపాధే ప్రధానలక్ష్యంగా సాగుతుందని ఆయన స్పష్టం చేశారు!

ఈ విషయంలో సంస్థ సరియైన రీతిలో స్పందించని పక్షంలో,గ్రామ వైసీపీపార్టీ త్వరలో తన అధ్యక్షతన సమావేశమై,గ్రామ స్థాయిల్లో ఉద్యమకార్యాచరణతో పాటు,హైకోర్ట్ లో ప్రజాప్రయోజన వ్యాజ్యం(PIL) దాఖలు చేయడంద్వారా న్యాయపోరాటం

# సొంత ఇంటి కలను సాకారం చేసిన ప్రభుత్వం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): కృష్ణపల్లి జగనన్న కాలనీలో నూతన గృహ ప్రవేశానికి హాజరై లబ్ధిదారుల కుటుంబాన్ని ఆశీర్వదించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకం ద్వారా రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా పెద్ద యెత్తున ఇండ్ల నిర్మాణం చేపట్టి లక్షలాది మంది పేద ప్రజల జీవిత ఆశయం సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి కి దక్కుతుంది అని పార్వతీపురం మండలం, కృష్ణపల్లి గ్రామంలో గల జగనన్న కాలనీలో నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలిపారు. ఎమ్మెల్యే చేతులు మీదుగా కొబ్బరికాయ కొట్టి నూతన గృహప్రవేశం గావించిన అంతరం ఎమ్మెల్యే గారు లబ్ధిదారుల కుటుంబాన్ని ఆశీర్వదించి నూతన గృహంలో అంతా మంచి జరగాలి అని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈజగనన్న కాలనీలో సుమారుగా 130 ఇల్ల నిర్మాణం సెరవెగంగా జరుపుకుంటూ ఒక కొత్త ఊరు నిర్మాణమే జరుపుకోవడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు. అలానే జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పన కూడా అంతే వేగంగా అభివృద్ధి చేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు. కాలనీలో విద్యుత్ సదుపాయంతో పాటు కాలువలు, రోడ్లు నిర్మాణాలు కూడా పూర్తి చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు జెడ్పీటీసీ బలగ రెవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీలు సిద్ధ జగన్నాధ రావు, పి శంకర్రావు, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, సర్పంచ్ బోను రామి నాయుడు, వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్లు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ సైనికుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ పడుతుంది



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు భారత మాజీ సైనికుల సంక్షేమ సంఘం, పార్వతీపురం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 74వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతులు మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు. రైతు బజారు ప్రక్కన నూతనంగా నిర్మాణం చేస్తున్న మాజీ సైనికుల సంక్షేమ భవనం ప్రాంతలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే సైనికులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ అందరికీ అన్నీ విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని, మీరంతా బాగుండాలి అని మాజీ సైనికులను ఉద్దేశించి ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు కౌన్సిలర్ సభ్యులు కోరాడ నారాయనారావు, జాయింట్ సెక్రటరీ, జిల్లా మాజీ సైనికుల, ప్రజా ప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): నూతనంగా ఏర్పడిన జిల్లాలో మొదటిసారిగా 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ జెండాను ఎగురవేసారు. అనంతరం పోలీసు పెరేడ్ ను పరిశీలించి గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు ప్రసంగిస్తూ జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. జిల్లా ఏర్పడిన తరువాత తొలిసారిగా ఇక్కడ జరుగుకోవడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా అభివృద్ధి, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ప్రగతి గూర్చి తెలియజేసారు. కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ., వ్యవసాయం, పోలీసు, ఆరోగ్యం ఐ.సి.డి.ఎస్. విద్యాశాఖ, జలవనరులు, 198 బిఎన్ సి.ఆర్.పి.ఎఫ్. బెటాలియన్ మొదలైన ప్రభుత్వ శాఖలు వారి పథకాలను తెలియజేస్తూ శకటాలను ప్రదర్శించారు. డి.వి.ఎం.ఎం. స్కూలు, పార్వతీపురం, కె.జి.బి.వి. సీతానగరం, జి.టి.ఎన్.ఎ.హచ్.ఎస్. స్కూలు, లొంకిగూడ, డా. అంబేద్కర్ గురుకులం, కొమరాడ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ప్రభుత్వ శాఖలు ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేసారు. 198 బిఎన్ సి.ఆర్.పి.ఎఫ్. బెటాలియన్ ఏర్పాటుచేసిన ఆయుధ ప్రదర్శన విశేషంగా ఆకట్టుకొని, ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉత్తమ ప్రతిభకనబరిచిన జిల్లా అధికారులు,పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టరు ప్రశంశా పత్రాలు అందజేసారు. ప్రభుత్వ శకటాలలో మొదటి బహుమతి డి.ఆర్.డి.ఎ. శకటం , రెండవ బహుమతి వ్యవసాయశాఖ శకటం, తృతీయ బహుమతి పంచాయతీరాజ్-గ్రామీణ నీటి సరఫరా శకటానికి అందజేసారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఒ.ఆనంద్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్, శాసనసభ్యులు అలజంగి జోగారావు, అడిషనల్ ఎస్.పి.ఒ. కిరణ్ దిలీప్,రెవిన్యూ డివిజనల్ అధికారి కె. హేమలత, జిల్లా అధికారులు, ప్రజలు హాజరైనారు.

# బాదం మాధవరావు చేసిన సేవలు ఆశయాలు కొనసాగిస్తాం




పిఠాపురం, (విశాఖ సమాచారమ్): అపర ధాణకరణ శ్రీ బాదం మాధవరావు కాకినాడ ఆయన స్వగృహంలో స్వర్గస్థులు అయ్యారు. పిఠాపురంలో ఆయన స్వగృహం అభ్యుదయ ఫౌండేషన్ భవనంలో పుర ప్రముఖులు, అభిమానుల కోసం వారి కుటుంబ సభ్యులు రావటం జరిగింది.

మాధవరావు చేసిన సేవలు వారి కుటుంబ సభ్యులు మరియు పుర ప్రముఖులు గుర్తుచేసుకున్నారు.

ఈ సందర్భంగా వారి సోదరులు మాట్లాడుతూ అభ్యుదయ ఫౌండేషన్ ద్వారా మాధవరావు చేసిన సేవలు, ఆయన ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో వారి సోదరులు బాలసుబ్రహ్మణ్యం గుప్త, వెంకట సత్యనారాయణ మూర్తి, వెంకట శ్రీరామచంద్ర మూర్తి, కృష్ణారావు, వెంకటరమణ మూర్తి, వీరభద్ర రావు, సూర్యప్రకాష్ , హనుమంతరావు, మన ఊరు మన బాధ్యత సభ్యులు కొండేపూడి శంకర్రావు, అల్లవరపు నగేష్, వెన్నాపు చక్రధరవు, కొమ్మనాపల్లి అప్పారావు, గట్టి కృష్ణ దేవరాయ, పుర ప్రముఖులు మరియు వారి అభిమానులు పాల్గొన్నారు.

# ఉత్తమ మహిళా పోలీస్ జిఎన్ఎస్ శిరీషకు జిల్లాఎస్పీ ప్రశంస



శంఖవరం, (విశాఖ సమాచారమ్): 74వ గణతంత్ర దినోత్సవంలో ఉత్తమ గ్రామసచివాలయ మహిళా పోలీస్ గా జిల్లా స్థాయిలో అవార్డు పొందిన జిఎన్ఎస్.శిరీషను ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబు అభినందించారు. గురువారం కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శంఖవరం మహిళా పోలీస్ శిరీషను ప్రశంసా పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు సేవలందించడంలో పోలీసుశాఖ నుంచి సిబ్బంది, మహిళా పోలీసులు ఒక అడుగు ముందుగాఉండాలన్నారు. ప్రభుత్వ సేవకులుగా ప్రజలు మెచ్చేలా నిశ్వార్థంగా సేవలందించాలన్నారు. అవార్డు గ్రహీత జిఎన్ఎస్.శిరీష మాట్లాడుతూ, విధుల్లోకి చేరిన తరువాత వచ్చిన ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. జిల్లా ఎస్పీ, సిఐ, ఎస్ఐ సూచనలు పాటిస్తూ సచివాలయ పరిధిలో శక్తి వంచన లేకుండా పనిచేసి ప్రజలకు సేవలందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా సహచర గ్రామసచివాలయ మహిళా పోలీసులు కళాంజలి, నాగమణి, గౌతమి, రజియా, సచివాలయ కార్యదర్శిలు రమణమూర్తి, శంకరాచార్యులు, సత్య మరియు గ్రామ సచివాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్ర టిడ్కో చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా ఘనతంత్ర దినోత్సవ వేడుకలు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర ప్రదేశ్ గణతంత్ర దినోత్సవం ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం లో జరిగిన వేడుకలలో టిడ్కో సంస్థ గృహ నమూనా సఖటం నకు ప్రథమ బహుమతి అందజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి తదుపరి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా జమ్మాన ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో ఈరోజు విజయవాడ లో ఏ.పి.టిడ్కో చైర్మన్. జమ్మాన ప్రసన్న కుమార్ అధికారిక పర్యటనలో భాగంగా టిడ్కో రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించినటువంటి 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగముగా టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్.శ్రీధర్ (ఐ.ఏ.ఎస్) వారితో కలిసి జాతీయపతాక ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.అనంతరం సభలో మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్లు - వై.యెస్.ఆర్. జగనన్న నగర్ జిం3 ప్రాజెక్ట్ లో భాగముగా రాష్ట్రములో నేటివరకు రాష్ట్రములో జరిగినటువంటి గృహప్రవేశాలలో ఉద్యోగుల సమిష్ఠ కృషిని కొనియాడుతూ ఈ 2023 సంవత్సరం చివరినాటికి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు గృహ నిర్మాణాలను పూర్తి చేసి ముఖ్యమంత్రివై.యెస్.జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా టిడ్కో గృహాలను లబ్దిదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేసి పూర్తి స్థాయిలో లబ్ధిదారులకు అందజేసేవిధముగా కృషి చేయాలని అధికారులను కొరడమైనది. ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్.శ్రీధర్ (ఐ.ఏ.ఎస్) వారిని తదుపరి చీఫ్ ఇంజనీర్గోపాలకృష్ణ రెడ్డి ని జనరల్ మేనేజర్ గీతా ని, నవరత్నాలు స్టేట్ కో ఆర్డినేటర్ ఏ.పి.టిడ్కో విజయ్ కుమార్ ని, సూపరెంటెండింగ్ ఇంజనీర్లను, ఉత్తమ ప్రతిభకనబర్చిన 57 మంది ఇతర సాంకేతిక నిపుణులు ను ఎన్నడూలేని విధంగా ప్రశంసాపత్రములను మరియు జ్ఞాపికలను బహూకరిస్తూ సత్కరించడం జరిగింది, అదేవిధంగా ఇదే నూతన ఉత్సాహముతో రాబోయే రోజులలో మరింత కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని కొరడమైనది.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు పి.రాఘవరావు కె. నాగేశ్వరమ్మ చీఫ్ ఇంజనీర్లు, సూపరెంటెండింగ్ ఇంజనీర్లు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని పూర్వ వైభవాన్ని తీసుకువద్దాం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అరకు వేలి న్యూస్ తేదీ 26.01.2023న విశాఖపట్నం జిల్లా జగదంబ సెంటర్ దగ్గర ఉన్న ఎల్లమ్మ తోట కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న సమస్యలు గిరిజనుల సమస్యలు మరియు గిరిజన ప్రాంతంలో ఉన్న సమస్యలను రూపొందించి కాంగ్రెస్ పార్టీ ప్రజా దర్బార్ గోడపత్రికలను ముద్రించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ విభాగం చైర్మన్ మరియు అరకు వేలి నియోజకవర్గం ఇంచార్జి శ్రీమతి పాచిపెంట శాంత కుమారి ఈ కాంగ్రెస్ పార్టీ ప్రజా దర్బార్ గోడ పత్రికలను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు గిడుగు రుద్రరాజు గారు చేతులు మీదుగా ఆవిష్కరించారు సుమారు 25 సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి ఇంత గొప్ప కార్యం చేయడం గర్వించదగ్గ విషయం దీనిని పూర్తిగా అభినందిస్తున్నాము అని అన్నారు అదేవిధంగా చేయి చేయి కలుపుదాం .హత్ సె హత్అభియాన్ భారత్ జోడో రాహుల్ గాంధీ గారి నాయకత్వాన్ని బలపరుద్దాం2024 సంవత్సరంలో యువ నేత శ్రీ రాహుల్ గాంధీ గారిని భారత దేశ ప్రధానమంత్రిని చేద్దాం అందరం కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవాన్ని తీసుకొద్దాం పాదయాత్రఈరోజు విశాఖపట్నం ప్రారంభించిన కార్యక్రమం నందు శాంతకుమారి పాల్గొనడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ప్రజా దర్బార్ గోడపత్రిక ఆవిష్కరించిన కార్యక్రమంలో ఏఐసీసీ మెంబర్ శ్రీ మీయ్యప్పన్ గారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్లు గౌరవనీయులు షేక్ మస్తాన్ వల్లి, పోచరెడ్డి రాకేష్ రెడ్డి, జంగా గౌతమ్, రాష్ట్ర నాయకులు శ్రీ మూల వెంకటరావు,శ్రీ హరి కుమార్ రాజు, శ్రీ .కేవీఆర్ నాయుడు ,శ్రీ.మీసాల సుబ్బన్న,శ్రీ బోయిన భానుమూర్తి యాదవ్,శ్రీ జగత శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన నలుగురు ప్రభుత్వ ఉద్యోగులకు అవార్డులు



చోడవరం, (విశాఖ సమాచారమ్): గణతంత్ర దినోత్సవం సందర్భంగా, చీడికాడ మండలంలో ,ప్రతిభ కనబరిచిన నలుగురు ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ పటాన్సెట్టి చేతుల మీదుగా పలువురు అవార్డులు అందుకున్నారు. పశు సంవర్ధక శాఖ సహాయకులు శరగడం గంగు నాయుడు (బయలుపూడి సచివాలయం) VRO జేబీపురం. dav సన్యాసిరాజు శ్రీను. వెల్ఫేర్ అసిస్టెంట్ మామిడి వరహాల మూర్తి (కోణం సచివాలయం) డిజిటల్ అసిస్టెంట్( అప్పలరాజు వరం సచివాలయం)శ్రీనివాస్ కుమార్ . అవార్డు గ్రహీతలకు ఎంపీడీవో జయప్రకాష్రావు, ఎమ్మార్వో , B.V. రాణి, మరియు పశుసంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్ .వి. చిట్టి నాయుడు, పసు సంవర్ధక శాఖ వైద్యులు పలువురు ప్రజాప్రతినిధులు అవార్డు గ్రహీతలకు అభినందన తెలియపరిచారు.

## గౌరమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన గౌరీ పంచాయతన దేవస్థానం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం శ్రీ గౌరీ పంచాయతన దేవాలయ పాలకవర్గం సభ్యులు ఆలయంనుండి గవరపాలెం శతకం పట్టులో ఉన్న శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆలయానికి ఊరేగింపు వెళ్లి పట్టు వస్త్రాలు సమర్పించారు.గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరులమహోత్సవ సందర్భంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆలయానికి వెళ్లి పట్టు వస్త్రాలు , పిండి వంటలు సారె సమర్పించారు. ఊరేగింపులో తప్పె డి గుళ్ళు ,సన్నాయి, కోలాటాలు చోటు చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో గౌరీ పంచాయతీ దేవస్థానం అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు, కార్యదర్శి బుద్ధ రవణాజీ కోశాధికారి కర్రి సూర్యనారాయణ ఆళ్ల లక్ష్మీ నరసింహారావు పెంటకోట బాలకృష్ణ పెంటకోట ఉమామహేశ్వర రావు బొడ్డేడ అప్పారావు గీతా మహిళా మండలి సత్తం తల్లి దేవస్థానం కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డిఆర్డీఏ శకటానికి ప్రథమ బహుమతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 74వ భారత గణతంత్ర వేడుకలలో భాగంగ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, పోలీసు కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్ తదితర అధికార యంత్రాంగం సమక్షంలో మొత్తం పది శకటాలను ప్రదర్శించారు. జీవీఎంసి, విఎమ్ఆర్డీఏ, స్కూల్ ఎడ్యుకేషన్ మరియు ఎ.పి సమగ్ర శిక్ష, పౌర సరఫరా, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ(డీఆర్డీఏ) , వ్యవసాయ శాఖ , హార్టీకల్చర్, ఎ.పి స్టేట్ హౌసింగ్, యానిమల్ హజ్బెండరీ, ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల శకటాలు చోటు చేసుకున్నాయి. ఆయా శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కళ్లకు కట్టినట్లు చూపించారు. వీటిలో జిల్లా గ్రామీణ అభివృద్ధి (డీఆర్డీఎ) శకటం ప్రథమ స్థానం పొందింది. విద్యా శాఖకు చెందిన శకటానికి ద్వితీయ, స్త్రీ శిశు సంక్షేమ శాఖకు చెందిన శకటానికి తృతీయ స్థానాల్లో నిలిచి బహుమతులు అందుకున్నాయి. జివియంసి, విఎంఆర్డిఏ శకటాలకు స్పెషల్ బహుమతులు వచ్చాయి.

పోలిస్ బ్యారెక్సు నందు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 12 స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.

## గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో 57వ సచివాలయం, 177వ రోజున పార్వతీపురం మండలం, పుట్టూరు గ్రామంలో 2వ రోజున ప్రారంభం అయిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలను వారి గడపల వద్దనే కలుసుకుని వారందరికీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను తెలియచేసి, సమస్యలు ఏమైనా ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకొని రాష్ట్ర సీఎం వైయస్ జగన్ ని మళ్లీ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరుతూ వారి వద్ద నుంచి ఆశీర్వాదములు తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కార్యాలయములో ఘనంగా రిపబ్లిక్ డే దినోత్సవాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా విశాఖపట్నం రేంజ్ పోలీస్ కార్యాలయంలో ఎస్.హరికృష్ణ పతాకావిష్కరణ చేసి గౌరవ వందనం చేశారు. మన దేశం స్వాతంత్ర్య, సర్వ సత్తాక, ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర దేశంగా ఆవిర్భవించడం ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని అందించాలి



విజయనగరం, జనవరి 26 : భావి తరాలకు రాజ్యాంగ స్ఫూర్తిని అందించాలని, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పిలుపు నిచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా, కలెక్టరేట్లో జాతీయ పతాకాన్ని గురువారం ఆవిష్కరించారు. గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, స్వాతంత్ర సమర యోధులు రగిల్చిన స్ఫూర్తి, దేశభక్తి మనందరికీ ఆదర్శనీయమని అన్నారు. దేశం అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతోందని, 2047 నాటికి అభివృధి చెందిన దేశం గా చూడాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు సూర్య నారాయణ, పద్మలత, ఐ సి డి ఎస్ పిడి శాంతకుమారి, డీఈవో లింగేశ్వర రెడ్డి,. జిల్లా వ్యవసాయ శాఖాధికారి త్రినాథస్వామి సర్వే శాఖ ఏడి త్రివిక్రమరావు, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 177వ రోజున, 57వ సచివాలయం పరిధిలో గురువారం నాడు పార్వతీపురం మండలం, పుట్టూరుసచివాలయం పరిధిలో గల అదే గ్రామంలో ఎమ్మెల్యేఅలజంగి జోగారావు సారధ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 2వ రోజున చేపట్టగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామ సర్పంచ్ గుంట్రేడ్డి సతీష్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు ఎగిరెడ్డి లక్ష్మి, ఎక్స్ సర్పంచ్ ఎగిరెడ్డి రమణమూర్తి, గ్రామ నాయకులు, పెద్దలు ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకుని సమస్యలు ఏమైనా అంటే వాటిని అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు పెద్ద సమస్యలు అయితే అధికారులచే నమోదు చేయించి వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాలని వారికి ఆదేశించడం జరిగింది. ప్రజలందరికీ మేలు చేస్తున్న సీఎం వైయస్ జగన్ ని మళ్లీ సీఎం గా గెలిపించు కోవాలని కోరుతూ మీరంతా వచ్చే 2024 ఎన్నికల్లో మళ్లీ సీఎంగా దీవించాలి అని పిలుపు ఇచ్చారు. ప్రజలు అంతా గడప గడపనా ఎమ్మెల్యే ని ఆప్యాయంగా ఆహ్వానించి ఎమ్మెల్యే గారి ద్వారా సీఎం వైఎస్ జగన్ ని మనసారా దీవించి ఆశీర్వదించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాథ రావు, పూడి శంకర్రావు, ఏఎంసి చైర్ పర్సన్ ఏం బాగ్యశ్రీ, మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, ఆత్మ చైర్మన్ వై తిరుపతిరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు బడే రామారావు, బంకూరు రవి కుమార్, ఎస్ శ్రీరాములు, బి శ్రీరంజన్, వై వెంకటరమన, ఎస్ శ్రీరాములు నాయుడు, బోను రామీ నాయుడు, పైల సూరిబాబు, బూర పండు, యాళ్ళ ప్రతాప్, జక్కు ప్రవీణ్ కుమార్, జీ శంకర్రావు, మండల వైసీపీ సీనియర్ నాయకులు మువ్వల సత్యం నాయుడు, కాపారపు సత్యన్నారాయణ, బలగ నాగేశ్వరరావు, వెంపలి గురురాజు, బంకపల్లి రామకృష్ణ, నవరాపు రాజారావు, చందాన శివాజీ, తొడబండి రవికుమార్, మజ్జి శేఖర్, యంట్రాపు శ్రీరాములు నాయుడు, వంగపండు కృష్ణ, ఏం విశ్వనాథం, బి త్రినాథ, ఏ రామకృష్ణ, మండల జేసిఎస్ కన్వీనర్ బంకపల్లి వాసుదేవరావు, స్కూల్ కమిటీ చైర్మన్ పప్పల శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సచివాలయం కన్వీనర్లు, మండల అధికారులు ఎంపిడిఓ, ఏంఅర్ఓ, ఏఓ, ఏపిఓ, ఏపిఎం, వ్యవసాయ అధికారి, హౌసింగ్ ఏఈ, ఎలక్ట్రికల్ ఏఈ, ఇతర అధికారులు, స్టేట్ డైరెక్టర్లు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వంద అడుగుల జాతీయ జెండాను మీట నొక్కి ప్రారంభించిన కలెక్టర్



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం కాకినాడ కలెక్టరు కార్యాలయ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వంద అడుగుల ఎత్తు జాతీయ జెండాను జిల్లా కలెక్టరు డా కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టరు ఎస్ ఇలక్కియ, డీఆర్వో కె శ్రీధర్ రెడ్డి, కాకినాడ కమిషనర్ కె రమేష్ తదితరులతో కలిసి మీట నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృత్తికా శు క్లా మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. కాకినాడ స్మార్ట్ సిటీ నిధులు రూ. 20లక్షలతో కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో వంద అడుగుల ఎత్తు జాతీయ జెండాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశభక్తిని ప్రజలలో పెంపొందించడంతోపాటు పర్యాటకంగా కాకినాడ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో కాకినాడలో బీచ్ రోడ్డు, వివేకానంద పార్క్, రైల్వే స్టేషన్, వారపు రోడ్డు వంటి ప్రాంతాల్లో ఇటువంటి జాతీయ జెండాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్యాక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీనివాసురావు, డీఎం సివిల్ సప్లయ్ డీ.పుష్పమణి, బిసి కార్పొరేషన్ ఈడి ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి, వికాస పీడీ కె.లచ్చారావు, కాకినాడ నగరపాలక సంస్థ ఎస్ఈ పి.సత్యకుమారి, ఇతరులు పాల్గొన్నారు.

అనంతరం కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టరు, జేసీ, డీఆర్వో ఇతర అధికారులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి చిన్నారులకు, పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు పంచిపెట్టారు.

# శకటాల ప్రదర్శనలో నారీ శక్తి, స్వదేశీ గన్లు, అగ్నివీరులు



దిల్లీ: దేశవ్యాప్తంగా గణతంత్ర వేడుకలు సంబరంగా జరుగుతున్నాయి. దేశంలోని విభిన్న సంస్కృతులను చాటేలా శకటాల ప్రదర్శన జరిగింది. సైనిక శక్తిని ప్రదర్శిస్తూ త్రివిధ దళాలు కవాతును నిర్వహించాయి. వీటిల్లో నారీ శక్తి, అగ్ని వీరులు ప్రధాన ఆకర్షణగా మారారు. ఇలా ఎన్నో మొదటి సారి చోటు చేసుకొన్న విశేషాలు ఉన్నాయి.

ఇంతకుముందు వరకు పరేడ్ నిర్వహించే మార్గాన్ని రాజ్‌పథ్‌గా పిలిచేవారు.. కేంద్ర సర్కారు చేపట్టిన సెంట్రల్ విస్టా పునర్నిర్మాణంలో భాగంగా కొన్ని మార్పులు చేసిన ఈ మార్గం పేరును కర్తవ్య పథ్‌గా మార్చింది.

ఈ వేడుకలకు మొదటిసారి ఈజిప్ట్ అధ్యక్షుడు హాజరయ్యారు. ఆ దేశానికి సైనిక బృందం కూడా ఈ కవాతులో పాల్గొంది.

కొత్తగా సైన్యంలో చేరిన అగ్నివీరులు పరేడ్‌లో భాగమయ్యారు.

సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌కు చెందిన మహిళా బృందం ఈసారి వేడుకలకు ప్రధాన ఆకర్షణ. దీనికి అసిస్టెంట్ కమాండెంట్ పూనమ్ గుప్తా నేతృత్వం వహించారు. 29 ఏళ్ల దిశా అమృత్ 144 మంది యువ సైలర్లున్ననౌకాదళ కవాతు బృందానికి నేతృత్వం వహించారు. లెఫ్టినెంట్ చేతనాశర్మ ఆకాశ్ గగనతల రక్షణ వ్యవస్థకు నాయకత్వం వహించారు . వాయుసేన కవాతు బృందాన్ని స్క్వాడ్రన్ లీడర్ సింధూ రెడ్డి ముందుండి నడిపించారు.

మాదక ద్రవ్యాల రవాణపై పోరాడే నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో శకటాన్ని ప్రదర్శించడం విశేషం.

ఆత్మనిర్భర్ నినాదంలో భాగంగా.. ఈ సారి రష్యన్ ట్యాంకులను దూరం పెట్టారు. అర్జున్ యుద్ధ ట్యాంక్, ఆకాశ్ క్షిపణి వ్యవస్థను ప్రదర్శనకు ఉంచారు. అలాగే గౌరవవందనంలో దేశీయంగా రూపొందించిన 105ఎంఎం లైట్ ఫీల్డ్ గన్స్‌ను ఉపయోగించారు.

## శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి కళ్యాణం



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## వృద్ధులకు చీరలు పళ్ళు పంపిణీ : గోల గాని శ్రీనివాస్



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి భర్త వైయస్సార్సీపి సీనియర్ నాయకులు, 11వ వార్డు అధ్యక్షులు గొల్ల గాని శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను సందర్భంగా గురువారం జీవీఎంసీ 11వ వార్డు శ్రీహరి నగర్ లో వృద్ధులకు చీరలు, పళ్ళు పంపిణీ చేశారు. అదేవిధంగా ఆరిలోవ అంబేద్కర్ విగ్రహం వద్ద గల ప్రైమరీ స్కూల్ లో పిల్లలకు చైల్డ్ హెల్ప్ ఫౌండేషన్ అనే ఎన్జీవో సంస్థ ద్వారా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కార్పొరేటర్లు, మహావిశాఖ నగరపాలక సంస్థ ప్రముఖులు సీఈ కృష్ణరాజు, , ఎడిసి సన్యాసిరావు, శ్రీనివాస్, సి సి పి సురేష్ , సెక్రెటరీ నల్లనయ్య జోనల్ కమిషనర్ రాము, కనకమాలక్ష్మి, విజయ లక్ష్మి,శివ ప్రసాద్,కృష్ణ,మల్లయ్య నాయుడు, వైసిపి నాయకులు, కార్యకర్తలు స్థానిక నాయకులు ,గ్రామ పెద్దలు, మహిళలు, యువత వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రేమ సమాజంలో ఎస్సై కుమారుడి పుట్టినరోజు వేడుకలు

**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం స్థానిక ప్రేమ సమాజంలో చోడవరం ఎస్ఐ అప్పలనాయుడు చిన్న కుమారుడి పుట్టినరోజు వేడుకలు ప్రేమ సమాజం పిల్లల మధ్య కుటుంబ సమేతంగా వచ్చి నిరాడంబరంగా జరుపుకున్నారు . ఎస్సై మాట్లాడుతూ పిల్లలకి ఇలాంటి సేవా కార్యక్రమాలు అలవాటు చేయడం ద్వారా మంచి సమాజాన్ని నిర్మించడమే కాకుండా వారికి మంచి వ్యక్తిత్వం అలవాటు చేయవచ్చని తెలియజేశారు ఏ ఊరు వెళ్ళినా సరే ఆ చుట్టుపక్కల ఉన్నటువంటి అనాధాశ్రమాలలో పిల్లల పుట్టిన రోజు వేడుకలు చేయడం ఆనవాయితీగా వస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రేమ సమాజం ప్రసాదరాజు గారు ఆర్కు స్వచ్ఛంద సంస్థ ప్రసాద్ గారు గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ పాల్గొన్నారు.

## గిరిజన విశ్వవిద్యాలయం లో ఘనంగా గణతంత్ర వేడుకలు



సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లో ఈ రోజు 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భం గా వైస్ ఛాన్సలర్ ఆచార్య తేజస్వి కట్టిమని కార్యక్రమంలో తొలుత మువ్వన్నెల జండాను ఎగురవేసి అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశం పుణ్య భూమి అని ఈ రోజు మనం ఆస్వాదిస్తున్న ఈ స్వాతంత్ర్యం ఎందరో త్యాగ ధనుల కృషికి నిదర్శనమని యువత తమ సామర్థ్యాలను ఎరిగి వాటికి అనుగుణంగా పట్టుదలతో కృషిచేసి సమున్నత శిఖరాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యాక్రమంలో విద్యార్థులు,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు దేశ భక్తి ఇనుమడింపజేసే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జాతీయ జెండాను ఆవిష్కరించి , ఆర్పీఎఫ్ దళాల గౌరవ వందనం స్వీకరించిన శ్రీ అరుణ్ కుమార్ జైన్ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉట్టిపడేలా ఆర్పీఎఫ్, రైల్వే పాఠశాలల విద్యార్థుల అద్భుత ప్రదర్శనలు.

# ప్రతి విషయాన్నీ మర్చిపోతున్నారా..



శరీరంలోని నిమిషాల మార్పుల నుండి మానసిక ఆరోగ్యంలో తేడాలు, పెరుగుతున్న మతిమరుపు వరకు, నిపుణులు తినే ఆహారం, జ్ఞాపకశక్తి, మెదడు పనితీరు, తార్కికం మధ్య బలమైన సంబంధం ఉందని నమ్ముతారు. 30 ఏళ్ళ తర్వాత ఆహారం మెదడు ఆరోగ్యాన్ని, జ్ఞాపకశక్తిని ఎలా మెరుగుపరుస్తుందో తెలుసుకుందాం.

డిజిటిల్ ప్లాట్‌ఫారమ్‌లో ప్రచురించిన ఓ నివేదిక ప్రకారం, అధ్యయనం ఒమేగా 3, హిప్పోకాంపల్ వాల్యూమ్‌ల మధ్య లింక్‌ను ఏర్పాటు చేసిందని, ఇది జ్ఞాపకశక్తి పనితీరు, అభ్యాస సామర్థ్యంతో పాటు తార్కికం, తార్కిక ఆలోచనలకు సహాయపడుతుంది. వృద్ధులు, మధ్య వయస్సు ఉన్నవారు. పెద్దవారిలో.

జ్ఞాపకశక్తి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడే ఆహారాలు ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా తీసుకోవడం వల్ల మెదడు కణాలు, కణజాలాలను పునరుత్పత్తి చేయడంలో, మరమ్మతు చేయడంలో క్రమంగా సహాయపడుతుంది. అంతేకాకుండా, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల డిమెన్షియా, అల్జీమర్స్ వ్యాధి పురోగతిని మందగించడంలో సహాయపడుతుందని శాస్త్రీయంగా నిర్ధారించబడింది. అవిసెగింజలు, అవకాడో, కొవ్వు చేపలు, లీన్ మీట్, పాలు, చియా గింజలు, బాదం వంటి కొన్ని ఆహారాలు. అంతేకాకుండా, ఈ ఫుడ్స్ తీసుకుంటే మెదడు కణాల ప్రేరణను పెరిగి, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది.

అయితే, పైన చెప్పినవన్నీ తినడంతో పాటు మానసికంగా దృఢంగా ఉండేందుకు ధ్యానం చేయడం, బాగా నిద్రపోవడం, చిన్న చిన్న పజిల్స్ ఫిల్ చేయడం, సోషలైజ్డ్‌గా ఉండడం, ఆనందంగా ఉండేలా చూడడం ముఖ్యమే. వీలైనంత వరకు ఒత్తిడికి చాలా వరకూ దూరంగా ఉండాలి. దీని కోసం యోగా, ధ్యానం వంటివి రెగ్యులర్‌గా ప్రాక్టీస్ చేయాలి. బాడీకి వీలైనంతగా నీటిని తీసుకోవడం కూడా ముఖ్యమేనని మరిచిపోవద్దు. ఏదైనా సమస్య గురించి మనసులోని మదనపడిపోకుండా పాజిటీవ్‌గా ఆలోచించడం అలవాటు చేసుకోవడం మరిచిపోవద్దంటున్నారు నిపుణులు. ఇలా నేచురల్‌గానే మీ బ్రెయిన్‌ని షార్ప్‌గా పనిచేసేలా చేయొచ్చు.

# కుదళ్ల నుండి బలమైన జుట్టు కోసం....



జుట్టు సంరక్షణ విషయంలో సవాళ్లను లేవనెత్తే పరిస్థితి ఎప్పుడూ ఉంటుంది. జుట్టు రాలడం ప్రధాన సమస్య. కానీ మనలో చాలామంది ఈ సంక్షోభాన్ని శాశ్వతంగా తొలగించడానికి మార్గాలను అన్వేషిస్తున్నారు. తరచుగా మన స్వంత అలవాట్ల వల్ల జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుంది. అది ఏమిటో తెలుసుకోవడానికి మనం మొదట శ్రద్ధ వహించాలి.

చుండ్రు, జుట్టు రాలడం మరియు చివర్లు చీలిపోవడం వంటివన్నీ జుట్టు డ్యామేజ్‌కి సాధారణ కారణాలు. కానీ అవకాడో మరియు మయోనైస్ జుట్టు ఆరోగ్యాన్ని పెంచడానికి చాలా అవసరం. ఇది జుట్టుకు అందించే ప్రయోజనాలు అనేకం.

ఎలా సిద్ధం చేయాలి కొంచెం మయోనైస్ తీసుకుని, బాగా పండిన అవకాడోతో కలపండి. ఈ రెండింటినీ కలిపి పేస్ట్‌లా చేసి, దానికి కాస్త గుడ్డులోని తెల్లసొన వేయాలి. ఈ మిశ్రమాన్ని మీ జుట్టుకు పట్టించండి. ఆ తర్వాత టోపీ ఆకారంలో జుట్టు మీద ఉంచి కవర్ చేయాలి. అరగంట తర్వాత తేలికపాటి షాంపూని ఉపయోగించి చల్లటి నీటితో శుభ్రం చేసుకోవచ్చు. ఇది మీ జుట్టుకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది.

జుట్టు ఆరోగ్యం కోల్పోవడం అనేది చాలా మందిని ఆపేస్తుంది. మీరు నూనెను కొనుగోలు చేసినప్పుడు మరియు దాని కోసం ఒక పరిష్కారాన్ని కనుగొన్నప్పుడు, అది ఇప్పటికే ఉన్న జుట్టును తొలగిస్తుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, అవకాడో మయోనైజ్ పేస్ట్ జుట్టుకు అప్లై చేయవచ్చు. ఇది జుట్టు ఆరోగ్యాన్ని పెంచడంలో సహాయపడుతుంది.

నల్ల జుట్టు కోసం హెయిర్ షాఫ్ట్‌ల మధ్య రాగి రంగు మారడం అనేది అనారోగ్య జుట్టుకు సంబంధించిన ముఖ్యమైన సంకేతాలలో ఒకటి. ఈ హెయిర్ మాస్‌ను అప్లై చేయడం ద్వారా జుట్టు యొక్క రాగి రంగును మార్చడానికి మరియు జుట్టుకు చక్కని నల్లని రంగును ఇవ్వడానికి సహాయపడుతుంది. జుట్టు ఆరోగ్య సంరక్షణపై ఎలాంటి సందేహాలు లేకుండా మనం ఈహెయిర్‌మాస్క్‌ని ఉపయోగించవచ్చు.

స్ప్లిట్ చివరలు స్ప్లిట్ ఎండ్స్ అనేది చాలా సాధారణ జుట్టు సమస్య కాదు. ఇది అనారోగ్య జుట్టును సూచిస్తుంది. దీనిని పరిష్కరించడానికి మనం ఈ ప్రత్యేకమైన హెయిర్ మాస్క్‌ని ఉపయోగించవచ్చు. ఇది స్ప్లిట్ చివరలను పరిగణిస్తుంది మరియు జుట్టుకు షైన్ మరియు రంగును జోడిస్తుంది.

జుట్టు రాలడం జుట్టు రాలడం అనేది ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేసే అంశం. మీరు పరిష్కారం కోసం చూస్తున్నప్పుడు ఈ హెయిర్ మాస్క్‌ని ప్రయత్నించవచ్చు. ఇది జుట్టు రాలడాన్ని నివారిస్తుంది మరియు ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఆరోగ్య పరంగా, ఈ హెయిర్ మాస్క్ జుట్టును మెరిసేలా మరియు ఆరోగ్యంగా మార్చడానికి ఉత్తమ మార్గంగా చెప్పబడింది.

తెల్ల జుట్టు అకాల గ్రేయింగ్ వంటి అసౌకర్యాలు మీ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తాయనడంలో సందేహం లేదు. అది పోగొట్టుకోవడానికి, రంగు పెరగడానికి, తలపై వెండి గీతలు పోవడానికి ఈ హెయిర్ మాస్క్ సరిపోతుంది. ఇది వివిధ జుట్టు ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుంది మరియు జుట్టుకు మెరుపును జోడిస్తుంది.

# వైరల్ ఇన్ఫెక్షన్లతో ఇబ్బంది పడుతున్నారా..



సాధారణంగా చలి కాలంలో రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉంటుంది. వైరస్ శరీరంలోకి ప్రవేశించినప్పుడు రోగనిరోధకతకు అంతరాయం కలుగుతుంది. వీటి కారణంగా వైరల్ ఇన్ఫెక్షన్లు వస్తాయి. ముక్కు, గొంతు, నాడీ, జీర్ణ సమస్యలు సర్వసాధారణమైపోతాయి. దగ్గు, తుమ్ములు, జ్వరం వంటి వైరల్ ఇన్ఫెక్షన్ల వ్యాప్తికి కారణమయ్యే అనేక అంశాలు ఉన్నాయి. అయితే వీటి బారిన పడ్డాక చాలా మంది ఆస్పత్రులకు వెళ్తుంటారు. వైద్యులు సూచించిన మందులను వేసుకుంటుంటారు. అయితే చికిత్స కన్నా నివారణ మేలు అన్నట్లుగా వైరల్ ఇన్ఫెక్షన్ల బారిన పడకముందే కొన్ని చిట్కాలు పాటిస్తే మంచి ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. తులసి.. చలికాలం వస్తున్నందున ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. శ్వాసకోశ సమస్యలకు సంబంధించిన ఇన్‌ఫెక్షన్‌ను నివారించడంలో సహాయపడే అత్యంత శక్తివంతమైన మూలికలలో తులసి ఒకటని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇది దగ్గును తగ్గించి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. లివర్ డిటాక్స్ సపోర్టును అందిస్తుంది. తులసిలో వైరస్‌తో పోరాడే అనేక యాంటీ-మైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి.

అల్లం.. ఇందులో జింజెరాల్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఇవి వైరల్ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. అల్లంలోని యాంటీ-మెడిసినల్ లక్షణాలు ప్రభావవంతంగా నిరూపితమయ్యాయి. దగ్గు, జలుబు, గొంతు నొప్పిని అరికట్టడంలో చక్కగా ఉపయోగపడతాయి. తులసి, అల్లం, తేనె ను తగినంత పరిమాణంలో మిక్స్ చేసుకుని ఉపయోగిస్తే మంచి లాభాలు ఉంటాయి. ఈ సమ్మేళనం వైరల్ ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్న రోగులను త్వరగా నయం చేయడానికి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. వీటిలో ఉండే ఔషధ గుణాలు రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి. రోజంతా చురుకుగా ఉండేలా చేస్తాయి.

తులసి లో ఉండే ఔషధాలు ఇన్ఫెక్షన్లను నయం చేయడానికి సహాయపడుతుంది. ఆయుర్వేద మూలికలలో కాల్షియం, విటమిన్లు ఎ, సి, జింక్, ఐరన్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలు ఉండటం వల్ల వైరల్ ఇన్ఫెక్షన్లను నయం చేయడం సులభం అవుతుంది. మూలికలను నీటిలో ఉడకబెట్టి, ఆపై తేనెతో సేవించవచ్చు. లేదా టీ రూపంలో తీసుకోవచ్చు.

# బొప్పాయిని ఇలా తింటే నడుము సన్నబడుతుందట..



ఆధునిక కాలంలో చాలామంది.. పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి నాటినుంచి బరువు పెరగడం, బెల్లీ ఫ్యాట్ లాంటి సమస్యలతో సతమతమవుతున్నారు. మీరు కూడా స్థూలకాయం లాంటి సమస్యతో బాధపడుతుంటే.. బొప్పాయి తినడం ప్రారంభించాలని నిపుణులు సూచిస్తున్యనారు. ఇది మీ పొట్టను శుభ్రంగా ఉంచడమే కాకుండా.. మీ శరీరంలో అనేక పోషకాలను భర్తీ చేస్తుంది. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కావున మీరు తీసుకునే ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. మరోవైపు బొప్పాయిలో విటమిన్ ఎ, విటమిన్ సి కూడా ఉంటుంది. ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు బెల్లీ ఫ్యాట్ సమస్యతో ఇబ్బంది పడుతుంటే.. బొప్పాయి బాగా సహాయపడుతుంది.

ఇంకా బరువు తగ్గడానికి బొప్పాయిని ఎలా తినవచ్చు..?

బెల్లీ ఫ్యాట్, బరువు తగ్గించడానిక బొప్పాయి పండును ఈ విధంగా తినండి

బొప్పాయి-పెరుగు: బెల్లీ ఫ్యాట్ తో ఇబ్బంది పడుతుంటే మీరు ఉదయాన్నే అల్పాహారంలో పెరుగులో కట్ చేసిన బొప్పాయిని తినవచ్చు. మీరు ఇందులో మరికొన్ని పండ్లను కూడా చేర్చుకోవచ్చు. ఇందులో నానబెట్టిన డ్రై ఫ్రూట్స్ కూడా తీసుకోవచ్చు. ఇది తింటే చాలా సేపు కడుపు నిండుగా ఉంటుంది. అతిగా తినకుండా ఉంటారు.

పాలు-బొప్పాయి: ఉదయాన్ని భారీగా అల్పాహారం తినాలనుకుంటే బొప్పాయి ట్రై చేయవచ్చు. ఒక గ్లాసు క్రీమ్ పాలు-బొప్పాయి కలిపి తీసుకోవాలి. దీనితో మీకు ప్రొటీన్లు కూడా అందుతాయి. మీ కడుపు చాలా గంటలపాటు నిండి ఉంటుంది. ఇంకా ఆరోగ్యానికి కూడా మంచిది. దీంతో నడుము స్లిమ్ అవ్వడమే కాకుండా బరువు తగ్గుతారు.

బొప్పాయి చాట్: సాదా బొప్పాయి తినడానికి ఇష్టపడకపోతే.. బొప్పాయి చాట్‌ను తయారు చేసి కూడా తినవచ్చు. దీని కోసం, బొప్పాయిని ముక్కలుగా కట్ చేసి దానిపై నల్ల ఉప్పు, నల్ల మిరియాల పొడిని చల్లుకోండి. ఇప్పుడు దానిని ఆస్వాదిస్తూ తినండి.

స్నాక్స్: ఇంకా.. బొప్పాయిని స్నాక్స్, సలాడ్ రూపంలో కూడా తినవచ్చు. రోజూ తింటే.. జీర్ణక్రియ మెరుగుపడటంతోపాటు.. బరువు తగ్గుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

# చలికాలంలో కళ్లు పొడిబారిపోతున్నాయా..



చలిపులి పంజా విసురుతోంది. సీజన్ ఆరంభంలోనే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతూ వణుకు పుట్టిస్తోంది. ఈ పరిస్థితుల్లో దగ్గు, జలుబు సాధారణమే. వీటితో పాటు చల్లని గాలుల వల్ల చర్మ సంబంధిత సమస్యలు కూడా వస్తాయి. అంతే కాకుండా కంటి ఆరోగ్యానికి చలి ఇబ్బంది కలిగిస్తుంది. వేసవితో పోలిస్తే శీతాకాలంలో కళ్లలో తేమ తక్కువగా ఉంటుంది. అయితే కొందరు వ్యక్తులు ఐ డ్రాప్స్ ద్వారా కళ్లను తేమగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. అయితే చలికాలంలో కళ్లు ఎందుకు పొడిబారుతాయో తెలుసా. ఇదేమైనా తీవ్రమైన సమస్యా. అనే అనుమానాలు మనకు కలుగుతాయి. శీతాకాలపు నెలలకు వాతావరణం, ఉష్ణోగ్రతలో మార్పులు వంటి కారణాలు ఉన్నాయి. ఉదాహరణకు ఒక వ్యక్తి ముఖం పై వీచే చల్లని గాలులు కళ్లు పొడి బారడానికి కారణం కావచ్చు. చలికాలంలో హీటింగ్ పరికరాల వినియోగం పెరగడం వల్ల, ఇండోర్ ఉష్ణోగ్రత కూడా కళ్లు పొడిబారడానికి దారితీయవచ్చు. గ్రంథులు తగినంత తేమను కలిగి ఉండటానికి తగినంత కన్నీళ్లను ఉత్పత్తి చేయకపోవడం వల్ల కళ్లు ఎండిపోయినట్లు కనిపిస్తాయి. కొన్ని మందులు కూడా సైడ్ ఎఫెక్ట్‌గా కళ్లు పొడిబారడానికి కారణమవుతాయి.

పొడి కళ్లతో బాధపడే వారికి దురద, గొంతు నొప్పి, ఎక్కువ కాంతిని చూడలేకపోవడం వంటివి లక్షణాలుగా చెప్పవచ్చు. అంతే కాకుండా కళ్లు సరిగా కనిపించకపోవడం, ఎక్కువగా నీరు కారడాన్ని గమనించవచ్చు. పొడి కళ్లతో బాధపడే వారికి అందించే చికిత్స సమస్య తీవ్రతపై ఆధారపడి ఉంటుంది. కాంటాక్ట్ లెన్స్‌లను క్రమం తప్పకుండా వాడే కొంత మందికి ఇలాంటి పరిస్థితి రావచ్చు. ఇలాంటి సందర్భాల్లో డాక్టర్లు సూచించిన కంటి చుక్కలు వాడాలి. కొన్నిసార్లు గాలిలో తేమ లేకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితులు వస్తాయి.

# సైక్లింగ్ అందరికీ మంచిది కాదా, ఎవరు సైక్లింగ్ చేయకూడదు



ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండేందుకు రోజూ చేసే వివిధ రకాల వ్యాయామ ప్రక్రియల్లో కీలకమైంది సైక్లింగ్. బాడీని పూర్తి ఫిట్‌గా ఉంచుతుంది. అందుకే వైద్యులు కూడా సైక్లింగ్ చేయమని సూచిస్తుంటారు. అదే సమయంలో కొంతమందికి సైక్లింగ్ లేని సమస్యలకు కారణమౌతుందంటున్నారు ఆరోగ్య నిపుణులు.

మెరుగైన ఆరోగ్యం కోసం సరైన ఆహారంతో పాటు ఎక్సర్‌సైజ్ కూడా అవసరం. ఎక్సర్ సైజ్ వల్ల బాడీ మొత్తం ఫిట్ గా, ఆరోగ్యంగా ఉంటుంది. రోజూ క్రమం తప్పకుండా జిమ్ కు వెళ్లి ఎక్సర్ సైజ్ చేసే తీరిక లేనప్పుడు లేదా జిమ్ వర్కవుట్స్ ఇష్టం లేక..సైక్లింగ్ అలవాటు చేసుకుంటారు. నిస్సందేహంగా సైక్లింగ్ ఆరోగ్యానికి చాలా మంచిది. సైక్లింగ్ వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందంటారు. సైక్లింగ్ శరీరాన్ని ఫిట్ గా ఉంచడమే కాకుండా..మానసిక ఆరోగ్యాన్ని కూడా కలగజేస్తుంది. మరి సైక్లింగ్ అందరికీ ప్రయోజనం కాదా అంటే కాదనే సమాధానం వస్తోంది. సైక్లింగ్ కొంతమందికి లేని సమస్యల్ని తెచ్చిపెడుతుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ఎవరు సైక్లింగ్ చేయకూడదో తెలుసుకుందాం..

**సైక్లింగ్ లాభాలు:** ప్రతిరోజూ క్రమం తప్పకుండా సైక్లింగ్ చేయడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. దాంతోపాటు రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. ఫలితంగా హార్ట్ స్ట్రోక్ ముప్పు తగ్గిపోతుంది. సైక్లింగ్ కారణంగా అధిక బరువు సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. బరువు తగ్గేందుకు సైక్లింగ్ మంచి మార్గం.

సైక్లింగ్ వల్ల మానసిక ఆరోగ్యం లభిస్తుంది. రోజూ సైక్లింగ్ చేస్తుంటే..ఆందోళన, ఒత్తిడి వంటి సమస్యల్ని జయించవచ్చు. సైక్లింగ్ కారణంగా హిప్పోక్యాంపస్ లో మజిల్స్ నిర్మాణంలో దోహదమౌతుంది. సైక్లింగ్ జ్ఞాపకశక్తిని పెంపొందిస్తుంది.

**సైక్లింగ్ ఎవరు చేయకూడదు :** జాయింట్ పెయిన్స్ , కీళ్ల నొప్పుల సమస్య ఉన్నవాళ్లు సైక్లింగ్ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయకూడదు. ఈ సమస్యలున్నవాళ్లు సైకిల్ తొక్కడం వల్ల సమస్య మరింత జటిలమౌతుంది. శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవాళ్లు ముఖ్యంగా ఆస్తమా, బ్రోంకైటిస్ వంటి పరిస్థితుల్లో సైకిల్ తొక్కకూడదు. సైక్లింగ్ సమయంలో బయట గాలి పీలుస్తున్నప్పుడు గుండె వేగం పెరిగి ఆస్తమా ఎటాక్ కావచ్చు.

# క్యారెట్ తొక్కలను పడేస్తున్నారా..



కంటి ఆరోగ్యానికి క్యారెట్ ఎంతో సహాయం చేస్తుందన్న విషయం మనకు తెలిసిందే. ఇందులో ఉండే విటమిన్లు, పోషకాలు శరీరానికి అద్భుత ప్రయోజనాలు అందిస్తాయి. చాలా మంది క్యారెట్ తినేటప్పుడు పొట్టు తీసేస్తుంటారు. అయితే ఇలా చేయడం ఏ మాత్రం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే క్యారెట్ పీల్ లో అధికంగా పోషక పదార్థాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇందులో విటమిన్ సి, బీ3 ఉంటాయి. క్యారెట్ పీల్ తో ఇతర వంటకాలనూ తయారు చేసుకోవచ్చు. క్యారెట్ తొక్కలను ఉప్పు నీటిలో మరిగించి, ఆ నీటితో సూప్‌లు, కూరలు చేసుకోవడానికి ఉపయోగించవచ్చు. తద్వారా ఇందులో ఉండే పోషక పదార్థాలన్నీ శరీరానికి అందుతాయి. పీల్ లో అధిక ఫైబర్ ఉంటుంది. ఇది కడుపు నిండిన భావన కలిగించి ఆకలి తగ్గించి, బరువు పెరగకుండా సహాయపడుతుంది. క్యారెట్ పీల్ తో చిప్స్ తయారు చేసుకోవచ్చు. నూనెలో వేయించడం లేదా ఎండలో ఆరబెట్టడం ద్వారా ఈ ప్రయోజనాలను పొందవచ్చు.

బేక్ చేయడానికి లేదా ఆరబెట్టడానికి, వేయించడానికి ముందు రుచి కోసం మూలికలు, మసాలా దినుసులను యాడ్ చేసుకోవచ్చు. క్యారెట్ తొక్కలకు తులసి, పైన్ గింజలు, ఆలివ్ కలిపి పేస్ట్ లాగా తయారు చేసుకోవచ్చు. వాల్‌నట్, పిస్తాతో పాటు క్యారెట్ తొక్కలను చేర్చడం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలను జోడించవచ్చు. అంతే కాకుండా ఆరబెట్టిన క్యారెట్ తొక్కలను పొడి చేసుకుని, వాటిని కూరల్లో వేసుకోవచ్చు.

ఆరోగ్యంగా ఉంటే రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. చలి కాలంలో అనారోగ్య సమస్యలు ఎక్కువగా వస్తాయి. ఈ కాలంలో తీసుకోవాల్సిన ఆహార పదార్థాల్లో క్యారెట్ కూడా ఒకటి. నిజానికి క్యారెట్ వల్ల చాలా రకాల ప్రయోజనాలను పొందవచ్చు. కంటి ఆరోగ్యంతో పాటు ఒంట్లోని కొవ్వును కరిగించడానికి క్యారెట్ ఉపయోగపడుతుంది. యాక్టీవ్‌గా ఉండేలా చేస్తుంది. అలాగే ఇందులో పోషక విలువలు సమృద్ధిగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ సమస్యలను నివారిస్తాయి. హై బీపీ తో బాధపడే వాళ్లకు కూడా క్యారెట్ బాగా ఉపయోగపడుతుంది. జీర్ణక్రియ కూడా బాగుంటుంది. ఇమ్యూనిటీని పెంచడానికి కూడా క్యారెట్ బాగా హెల్ప్ చేస్తుంది. క్యారెట్‌లో వుండే విటమిన్స్ జుట్టు పొడిబారకుండా ఉంచుతాయి. ఇలా క్యారెట్ వల్ల ఒకటి కాదు రెండు కాదు ఎన్నో లాభాలు ఉన్నాయి.

# పెసలను రోజూ ఇలా తింటే గుండె పదిలం..



పప్పు దినుసులు మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. చాలా మంది ప్రజలు తమ ఆహారంలో పప్పు, చపాతీ, అన్నం చేర్చుకోవడానికి ఇదే కారణం.. పప్పుల్లో ప్రొటిన్లు, పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అయితే.. ప్రొటిన్లకు మూలమైన అనేక రకాల పప్పు దినుసులను.. వివిధ రకాలుగా వండుతారు. అయితే ఆరోగ్యంగా ఉండేందుకు ఎక్కువగా తీసుకునే పప్పు పెసర పప్పు. పెసరపప్పు ఆరోగ్య పరంగా సూపర్ ఫుడ్ అని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇది బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. అదే సమయంలో, చాలా మంది ఉదయాన్నే మొలకెత్తిన పెసలను కూడా తీసుకుంటారు. ఎందుకంటే ఇది చాలా ఆరోగ్యకరమైనది. అయితే మొలకలను కొద్దిగా ఉడకబెట్టి మీ ఆహారంలో చేర్చుకుంటే.. ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు లభిస్తాయి.

ఉడకబెట్టిన పెసర పప్పు లేదా మొలకలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు..

తేలికగా జీర్ణమవుతాయి: మొలకెత్తిన పెసలను ఉడకబెట్టిన తర్వాత తింటే తినడానికి తేలికగా ఉండటమే కాకుండా త్వరగా జీర్ణం అవుతుంది. కడుపులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవు. అదే సమయంలో దీనిని తీసుకోవడం ద్వారా గరిష్ఠ పోషకాలు, ప్రయోజనాలను పొందవచ్చు. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్యే ఉండదు.

గుండె ఆరోగ్యంగా ఉంటుంది: ఉదయాన్నే ఉడకబెట్టిన మొలకెత్తిన పప్పు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అధిక రక్తపోటును అదుపులో ఉంచడంలో ఇది ఉపయోగపడుతుంది. దీన్ని రోజూ తీసుకుంటే గుండెపోటు, పక్షవాతం వంటి సమస్యలు దరిచేరవు.

శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది: ఉదయాన్నే ఉడకబెట్టిన మొలకెత్తిన వెన్నెలను తినడం ద్వారా మీరు రోజంతా మంచి అనుభూతి చెందుతారు. శరీరంలో శక్తి పెరుగుతుంది. ఉదయాన్నే పని చేసేవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మరోవైపు, మీరు వర్కౌట్‌కు ముందు పెసర పప్పును తీసుకుంటే.. శరీరం బలహీనంగా అనిపించదు.

## పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా వీఎమ్ఆర్డీఏ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున జాతీయ జెండాను ఎగరవేశారు. ముందుగా జాతిపిత గాంధీజీ, జవహర్ లాల్ నెహ్రు, డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలాలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వీఎమ్ఆర్డీఏ సెక్రటరీ వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో పతాకావిష్కరణ చేసిన జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ జాతీయ జెండాను ఎగరవేశారు. పతాకానికి వందన సమర్పణ అనంతరం పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ శ్రీనివాస మూర్తి, ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్, పౌర సరఫరాల అధికారి సూర్యప్రకాష్ రావు, తాసిల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న పద్మశ్రీ సివి రాజు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏటికొప్పాక లక్క బొమ్మలు స్థాయిని విశ్వవ్యాప్తం చేసిన పద్మశ్రీ చింతలపాటి వెంకటపతి రాజు గురువారం అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనను సాదరంగా ఆహ్వానించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ శాఖ జిల్లా అధికారి బుద్ధ లక్ష్మినగేష్ పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ సివి రాజు కు సాలువతో సత్కరించిఅమ్మవారు ఫొటోని బహుకరించారు. ఈ కార్యక్రమంలో సర్వేజనా ఐక్యవేదిక. హ్యూమన్ రైట్స్ అనకాపల్లి టౌన్ సెక్రటరీ. కోరుబిల్లి పరి, విల్లూరి సంతోష్ కుమార్ , ఎలమంచిలి విఆర్ఓ నాయుడు, అడ్వకేట్ ఎర్ర లచ్చన్న , ఆడారి అప్పాజీ, చదరం జగదీష్ కొండా జి , గుర్రం చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు

## సంగీత ప్రియులను అలరించేందుకు ఘనంగా ప్రారంభమైన జీ తెలుగు స రి గ మ ప ఛాంపియన్‌షిప్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 2022లో స రి గ మ ప ది సింగింగ్ సూపర్ స్టార్ సూపర్ సక్సెస్తో మరింత ఉత్సాహంగా సరికొత్త సీజన్ స రి గ మ ప ఛాంపియన్షిప్తో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది మీ జీ తెలుగు. ఈసారి స్పెషల్ ఏంటంటే.. కొత్త కంటెస్టెంట్స్ మధ్య కాకుండా ఇదివరకు సీజన్లలో గెలిచిన ఛాంపియన్స్ మధ్య ఈ ఛాంపియన్షిప్ టైటిల్కోసం పోటీ జరగబోతోంది. తెలుగు రాష్ట్రాల్లోని అత్యంత ప్రతిభావంతులైన గాయకులకు ప్రత్యేక వేదికను అందించాలనే లక్ష్యంతో ప్రారంభిస్తున్నస రి గ మ ప ఛాంపియన్‌షిప్‌లో గత సీజన్‌లలోని విజేతలు, బెస్ట్ ఫెర్ఫామర్స్ ఆరుగురు చొప్పున నాలుగు జట్లుగా తలపడనున్నారు.ఛాంపియన్‌లతో స రి గ మ ప ఛాంపియన్‌షిప్‌తో ఈ ఉత్తేజకరమైన సంగీత ప్రయాణంలో భాగం కావడానికి సిద్ధంగా ఉండండి, జనవరి 29 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు కేవలం జీ తెలుగులో మాత్రమే!టాలెంట్నిప్రోత్సహించడంలోఎప్పుడూముందుంటు ందిజీతెలుగు. డ్యాన్సింగ్, సింగింగ్షోలతో మట్టిలో మాణిక్యాలను గుర్తించిన ఘనత జీ తెలుగుకే దక్కుతుంది. తెలుగులో సూపర్సక్సెస్ఫుల్గాకొనసాగుతున్న సింగింగ్ 'సరిగమప'. ఈ షో అన్ని సీజన్లలో తమ స్వరంతో ప్రేక్షకులను అలరించి బాగా పాపులర్ అయిన గాయకుల మధ్యే పోట పెట్టి ఛాంపియన్స్ ఛాంపియన్ ఎవరో గుర్తించే కాన్సెప్ట్తోప్రారంభమైంది. ఈ సీజన్లో ప్రతి జట్టుకు ఒక మెంటర్ ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించడంపైజీ తెలుగు ఛానెల్ చీఫ్ కంటెంట్ ఆఫీసర్ ఆఫ్ తెలుగు క్లస్టర్ అనురాధ గూడూరు మాట్లాడుతూ, "గత దశాబ్దన్నర కాలంలో స రి గ మ ప విజయవంతంగా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చే అద్భుతమైన అవకాశాన్నిసృష్టించింది. 2022లో స రి గ మ ప ది సింగింగ్ సూపర్‌స్టార్ సూపర్ సక్సెస్తోఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అశేష అభిమానులను ఆకట్టుకుంది.

## గవరపాలెం గౌరమ్మ సంబరాలకు భారీ ఎత్తున ఏర్పాట్లు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు భారీ ఎత్తున సన్నాహాలు జరుపుతున్నట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాలసంతోష్ అప్పారావు నాయుడు తెలిపారు. గురువారం స్థానిక గవరపాలెం భిసెట్టి అప్పారావు కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం ఈఉత్సవానికి రాష్ట్రం నుండి కాక రాష్ట్రేతర ప్రాంతాల నుండి ఉత్సవాన్ని తిలకించేందుకు ప్రవాస ఆంధ్రులు వస్తుంటారు అన్నారు. ఈయాడాది భారీ ఎత్తున అమ్మవారి నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిశ్చయించిందని అందులో భాగంగా భారీ ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు, రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి జానపద కళారూపాలను రప్పించి ఉత్సవంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కొణతాల మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీ గౌరీ పరమేశ్వరుల ప్రోగ్రాం పాంప్లెట్ ను ఆవిష్కరించారు. 30 భారీ స్టేజిలు యువజనులు ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఇప్పటికే గౌరీ పరమేశ్వరుల ఆలయం నుండి చిన్న నాలుగు రోడ్ల జంక్షన్ వరకు ఖర్గపూర్ వారిచే ఏర్పాటు చేసిన భారీవిద్యుత్ కటౌట్లు, విద్యుత్ దీపాల అలంకరణలు పట్టణ ప్రజలను విశేషంగాఆకట్టుకుంటున్నాయని తెలిపారు. ఉత్సవాల్లో అనేక సంబ్రమాశ్చర్యాలను కలిగించే నేలవేషాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ప్రధాన కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు కోశాధికారి కొణతాల మహాలక్ష్మి నాయుడు ఉపాధ్యక్షులు కొణతాల వెంకట వరప్రసాద్ , సహాయ కార్యదర్శులు పివి రమణ దాడి కృష్ణ, పెంటపాడు వెంకట సత్యనారాయణ సూరిశెట్టి నర్సింగరావు డాక్టర్ కె నగేష్, బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ షెపర్డ్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా రిపబ్లిక్ డే దినోత్సవాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గుడ్ షెపర్డ్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వినూత్న రీతిలో అత్యంత ఘనంగా జరిగాయి. గణతంత్ర దినోత్సవ సందర్భంగా హైస్కూల్ యాజమాన్యం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అనకాపల్లి జిల్లా జడ్జి ఫణి కుమార్, అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ జెండా వందనం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ శ్రీ ఫణి కుమార్ మాట్లాడుతూ అనకాపల్లి రూరల్ జిల్లా అయినప్పటికీ ఈ స్కూల్ తరపునుండి అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో విద్యను అందిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం లో విద్యను మంచి ప్రమాణాలతో అందిస్తున్నారని విద్యార్థులలో మానసిక సమతుల్యత



పెంపొందించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. రత్నాకర్ మాట్లాడుతూ స్కూల్ ప్రిన్సిపాల్ ధర్మ దాస్ పాల్ తండ్రిఅయిన వినయా నంద్ చాలా కాలంగా సుపరిచితులని వారి వారసత్వంగా అంది వచ్చిన ఈ స్కూలుని అంతే ప్రమాణాలతో ధర్మదాస్ పాల్ నడుపుతున్నందుకు అభినందించారు. విద్యార్థులు మంచి నడవడికతో విద్యను అభ్యసించి వారి భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలన్నారు. మంచి నడవడిక మంచి మార్కులు ఉన్న విద్యార్థులకు మాత్రమే భవిష్యత్తులో మెరుగైన విద్యా ఉద్యోగ అవకాశాలు ఉంటాయని అన్నారు.. విద్యార్థులందరూ వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాళ్లను రత్నాకర్ ప్రారంభించారు. 24 జిల్లాల శకటాలను జిల్లా జడ్జి ఫణి కుమార్ ప్రారంభించారు. ఈ శకటాలు స్కూల్ నుండి బయలుదేరి మెయిన్ రోడ్డు లేదుగా సాగి నెహ్రూ చౌక్ మీదుగా రామచంద్ర థియేటర్ వరకు ఊరేగింపుగా పయనించాయి. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

## చింతలపాటి సత్యదేవ్ కు "బెస్ట్ పబ్లిక్ రిలేషన్స్ మేన్ " అవార్డ్ !



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమాజంలో వివిధ రంగాలద్వారా గత నలభై అయిదు సం.కు పైగా ప్రజా సత్సంబంధాల నేపథ్యంలో నిస్వార్థంగా సేవలనందిస్తున్న చింతలపాటి సత్యదేవ్ కు " బెస్ట్ పబ్లిక్ రిలేషన్స్ మేన్ " అనే అవార్డును సమర్పిస్తున్నట్లు 'పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా 'విశాఖ చాప్టర్ చైర్మన్ పి. యల్. కె . మూర్తి తెలిపారు.

జనవరి 27 వ తేదీ సాయంత్రం దస్పల్లా హెూటల్ లో తమ సంస్థ ఈ అవార్డును ఆయనకు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ అవార్డు ఉత్సవంలో సెంచూరియన్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ జి. యస్ . యన్. రాజు ముఖ్య అతిథిగా, ఆంధ్రవిశ్వవి విద్యాలయం జర్నలజం ప్రొఫెసర్ డి. వి. ఆర్. మూర్తి ఆత్మీయ అతిథిగా పాలొంటారని ఆయన పేర్కొన్నారు .

ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ (జగద్గురుపీఠం) వ్యవస్థాపకులైన మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య ( మాస్టర్ ఇ. కె ) ప్రబోధానికి, జీవన విధానానికి ప్రేరణ పొందిన సత్యదేవ్ 1977 నుండి జగద్గురుపీఠం డైరెక్టర్ గా , 1983 నుండి కులపతి బుక్ ట్రస్టు కార్యదర్శిగా సేవలనందిస్తున్నారు.

సామాన్య జనులకు తోడ్పడడాలనే సదాశయంతో ఆయన 2004 సం.లో "జనకులం ఫౌండేషన్ " ను నెలకొల్పారు.

1500 మంది నిరుద్యోగ మహిళలకు వృత్తి విద్యలలో శిక్షణ మిప్పించారు.

**ప్రభుత్వ రంగ సంస్థలలో సేవలు**

విశాఖ నగరాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వుడా పార్క్ లో వెయ్యి రోజులపాటు సంగీత, నృత్య, జానపద కార్యక్రమాలను నిర్వహించడంలో సత్యదేవ్ ఎనలేని కృషి చేసారు.

కేంద్ర ప్రభుత్వ సంస్థ "జన శిక్షణ్ సంస్థాన్ లో " ఆరు సంవత్సరాలు కార్యనిర్వాహక సభ్యునిగా పలు సేవల నందించారు .

విశాఖ కె. జి. హెచ్ , అలాగే ఆలిండియా రేడియో విశాఖ కేంద్ర సలహా సంఘ సభ్యునిగా కూడా ఆయన పని చేసారు .

**విశిష్ట అవార్డుల గ్రహీత**

వీరి సంఘసేవలకు గుర్తింపుగా 2017 లో రాష్ట్ర ముఖ్యమంత్రి విజయవాడలో వీరికి ఉగాది పురస్కారాన్ని అందజేసారు. విశాఖ జిల్లాకలక్టర్ నుండి సోషల్ వర్కర్ అవార్డును, అలాగే వుడా నుండి ఎక్సలెంట్ అవార్డును ఆయన అందుకున్నారు.

అలాగే వీరి విశిష్ట సేవలకు గుర్తించి మద్రాసు తెలుగు అకాడమీ , మలేషియా తెలుగు అసోషియేషన్, ఢిల్లీ తెలుగు అకాడమీ వీరికి అవార్డులను ఇవ్వడం జరిగింది. 2019 లో డల్లాస్ నగరంలో నార్త్ అమెరికా తెలుగు సొసైటీ వీరికి అవార్డును ఇచ్చి , ఘనంగా సన్మానించింది.

**గౌరవ డాక్టరేట్ :**

సత్యదేవ సాహిత్య , సంఘ సేవలను గుర్తించి సెంట్రల్ అమెరికా పనామాలోనున్న స్వాహిలీ యూనివర్సిటీ "డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ " ( హెచ్. సి) అనే గౌరవ డాక్టరేట్‌ను 2020 సం? లో ప్రదానం చేసింది .

**సత్యదేవ్ రచనలు :**

మాస్టర్ ఇ. కె దగ్గర పొందిన స్ఫూర్తి, శిక్షణల ఆధారంగా ఆయన "యువధర్మశతకం ", "యోగజీవనం", 'మాస్టర్ ఇ. కె జీవిత చరిత్ర' , 'ధర్మయోగం' , 'శుభమస్తు', 'వర్డ్స్ ఆఫ్ విజడం' వంటి ఇరవైకు పైగా పుస్తకాలను వ్రాసారు .

వివిధ తెలుగు, ఆంగ్ల దినపత్రికలకు 900 కు పైగా వార్తలను , 50 కు పైగా వ్యాసాలను ఆయన సమర్పించారు.

జెమిని టెలివిజన్ లో పది సంవత్సరాల పాటు ఆధ్యాత్మిక బోధనలు చేసారు . మాస్టర్ ఇ. కె నెలకొల్పిన "నా వాణి " అనే మాసపత్రికకు గత యాభై సం.లనుండి వ్యాసాలను వ్రాస్తున్నారు.

**నిర్మాణాత్మక కృషి**

జగద్గురుపీఠం భౌగోళిక అధ్యక్షునిగా కృషి చేసిన మాస్టర్ కంభంపాటి పార్వతీకుమార్ మార్గ దర్శకత్వంలో విశాఖలో నిర్మాణం చేయబడ్డ "మాస్టర్ ఇ. కె సుందరవనం", "బాలభాను విద్యాలయం, " " మాస్టర్ ఇ. కె సంస్కృతి సదన్" వంటి సంస్థలకు ప్రభుత్వనుండి స్థలాలను సేకరించడంలో సత్యదేవ్ చేసిన విశేష కృషి విశిష్టమైనది.

అలాగే శ్రీశైలంలో నిర్మాణం చేయబడ్డ మాస్టర్ ఇ. కె ప్రేమాశ్రమం", విశాఖలో "జనశిక్షణ సంస్థాన్ " భవనాలకు స్థల సేకరణలో సత్యదేవ్ తన వంతు సహకారాన్ని అందించారని కూడా పి.యల్. కె .మూర్తి పేర్కొన్నారు.

పి.యల్. కె .మూర్తి చైర్మన్ ,
పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ,
విశాఖపట్టణం చాప్టర్

## ప్రశాంతి నికేతన్ లో ఘనంగా రిపబ్లిక్ డే దినోత్సవాలు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రశాంతి నికేతన్ స్కూల్ లో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రశాంతినికేతన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ డైరెక్టర్ డి.చంద్రశేఖర్ ప్రసంగంలో గణతంత్ర దినోత్సవమ్ దాని యొక్క గొప్పదనం గురించి దేశనాయకుల త్యాగాలు , వారి గొప్పదనం పిల్లలకు వివరించడం జరిగింది. విద్యార్థులు జాతీయగీతాలు ఆలపించారు . వసంత పంచమి సందర్భంగా సరస్వతి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ డి.శ్రీనివాస రావు , హెడ్ మిస్ట్రెస్ కుమారి బి.వరాహ త్రివేణి మాట్లాడం జరిగింది . ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బందీ పాల్గొన్నారు.

## "వసంత పంచమి"

సరస్వతీ కటాక్షం ఓ సుక్రుతం ఓ వరం.

అందరికీ లభ్యం కాదు. నిష్టా గరిష్టులకు చేరువ. నిరంతర సాధన చేయాలి.

బుధ గ్రహ అనుగ్రహం అవస్యం. జన్మ నక్షత్రం కు బుధుడు అధిపతి ఐన వారి కి, అలాగే సంఖ్యా పరంగా 5, 14, 23 వ తేదీల్లో జన్మించిన వారికి బుధుని అనుగ్రహం మెండుగా ఉంటుంది.

మేధా దక్షిణామూర్తి, దత్తాత్రేయుడు ల ఆరాధన తో సరస్వతి ఆగమనం సుగమం చేసుకో వచ్చు.

భాసర జ్ఞాన సరస్వతీ ఆలయంలో ధ్యానం, నిద్ర శుభ ప్రదం. వాక్, ఆత్మ శుద్ధి కావాలి. కారణ జన్ములు ఓ చాగంటి ఓ గరిక పాటి ఓ సామవేదం ప్రవచనములకుజ ఆకర్షితులు కాని వారెవ్వరు. అందుకే నేడు వసంత పంచమి పర్వదినాన సరస్వతి ని ఆరాధిద్దాం, అమె కరుణా కటాక్ష సిద్ధి ని మనం కూడా గైకొనే ప్రయత్నం చేద్దాం.

డా. నండూరి రామకృష్ణ

## అత్యంత వైభవంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పాత నగరం బురుజుపేట నందుగల శ్రీ భావనఋషి ఈశ్వర ఆలయంలో శ్రీ పద్మశాలి ఆత్మీయ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో మంగళధ్వని వేద మంత్రాలతో శైవాగమ సాంప్రదాయంలో శ్రీ భక్త మార్కండేయ జయంతిని అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది ముందుగా ఆలయ అర్చకులు సన్నిధిలోగల శ్రీ భావనఋషి బద్రావతిదేవి దివ్యమూర్తులకు మరియు శ్రీ భక్త మార్కండేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు విఘ్నేశ్వర స్వామివారి పూజను ఆచరించి మహా మృత్యుంజయ హెూమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు శ్రీ భావనఋషి ఈశ్వర ఆలయ కమిటీ సభ్యులు శ్రీ పద్మశాలి ఆత్మీయసేవా సంఘం వ్యవస్థాపకులు కే రాంకుమార్ , విశాఖపట్నం పద్మశాలి జిల్లా అధ్యక్షులు పి రాజారావు, సంఘ సేవకురాలు వి గాయత్రి ఫణి కుమారి , ఇంధన భద్రరావు, కేవి నర్సింగరావు , ఇమంది రాంబాబు మరియు విశాఖ నగరం నలుమూలల నుంచి పద్మశాలి కులప్రముఖులు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా వారికి క్షీరాభిషేకం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):**మనోరమ థియేటర్ దరి శ్రీ షిరిడీ సాయిబాబా ధ్యాన మందిరంలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా వారికి గురువారం సందర్భంగా క్షీరాభిషేకం నిర్వహించారు . ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ పాల్గొని బాబావారిని దర్శించుకుని ఉత్సవమూర్తికి క్షీరాభిషేకం నిర్వహించారు ఆలయ అర్చకులు పేరు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు వీరితోపాటు ప్రముఖ సంఘ సేవకులు కడిమిశెట్టి గాంధీ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# వండర్ బుక్ ఆఫ్ రికార్డును దక్కించుకున్న జీవీఎంసీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 2022 సంవత్సరంలో సాధించిన ప్రగతి, లక్ష్యాలు మననం చేసుకుంటూ, లోపాలను సవరించుకొని 2023 వ సంవత్సరంలో మరింత నూతనోత్సాహంతో విశాఖ నగర సమగ్ర ప్రగతికి నిర్దేశించుకొని లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేశారు.

విశాఖ నగరంలో మంచి పర్యావరణం, ఆహ్లాదకరమైన వాతావరణం ప్రజలకు కల్పించడంలో జివిఎంసి నిత్యం కృషి చేస్తూనే ఉంది. ఆ దిశగా జూన్ 5వ తేదీ నుండి "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" సందర్భంగా విశాఖ నగరంలో "సింగిల్ యూజ్ ప్లాస్టిక్" వస్తువులను జివిఎంసి నిషేధించింది. విశాఖ నగరంలో ప్రజలు వస్త్ర సంచులను వినియోగించడం, ప్రతి ఇంటిలో ఎరువులు తయారు చేసుకోవడంపై జివిఎంసి చేపట్టిన అవగాహన కార్యక్రమాలపై నేరుగా మన "భారత ప్రధాని" ప్రశంసలను విశాఖపట్నం అందుకోవటం మన అందరికీ గర్వకారణం. ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా పర్యావరణ హితపరమైన వస్తువులు నగరంలో విరివిగా లభించేటట్లు ఆగస్టు 13 నుండి 15వ తేదీ వరకు "ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ మేళా" ను జివిఎంసి నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించింది.

విశాఖపట్నం జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో జివిఎంసి ప్రతి నెల మొదటి ఆదివారం "సాగర తీర స్వచ్ఛత" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వ్యర్థాలను వెలికి తీసే కార్యక్రమాలు జరుగుచున్నవి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విశాఖ నగరంలో ఆగస్టు-26వ తేదీన 28 కిలోమీటర్ల సముద్ర తీరంలో 45 ప్రదేశాల నందు 22 వేలకు పైగా నగర ప్రజలు పాల్గొని 74 టన్నుల పైగా వ్యర్థాలను వెలికి తీసే కార్యక్రమాన్ని జివిఎంసి నిర్వహించిందని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమానికి "వండర్ బుక్ ఆఫ్ రికార్డ్" ను జివిఎంసి దక్కించుకుంది. విశాఖ నగరంలో "రేంజర్ ఫోర్స్" అనే ఎన్జీవో సంస్థ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యొక్క రెండు లక్షల విద్యార్థినీ విద్యార్థులుతో BIG PROMISE పేరిట "సింగిల్ యూజ్ ప్లాస్టిక్" వస్తువులను విడనాడాలని వారి తల్లిదండ్రులకు లేఖలు వ్రాసి పంపించడం ద్వారా మరొక "వండర్ బుక్ ఆఫ్ రికార్డ్" ను జివిఎంసి దక్కించుకుంది. స్వచ్ఛ సర్వేక్షన్-2022 నగరాల పోటీలలో విశాఖ నగరానికి దేశంలోనే అతి పెద్ద "నాలుగవ" పరిశుభ్ర నగరంగా, గార్బేజ్ ఫ్రీ సిటీ నందు "5 స్టార్" స్థాయిని, బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత నగరంగా ODF వాటర్ ప్లస్ ధ్రువీకరణను, "ఇండియన్ స్వచ్ఛతా లీగ్" క్యాంపెయిన్ లో "టాప్ ఇంపాక్ట్ క్రియేటర్" గా జివిఎంసి అవార్డులను పొంది విశాఖ నగరం దేశంలోనే మరింత గుర్తింపును సాధించిందని తెలియజేస్తున్నాను.

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రజలకు కల్పించ వలసిన మౌళిక సదుపాయాలు, మెరుగైన సౌకర్యాలు అందించుట కొరకు నిత్యం సంక్షేమ కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు చేపడుతుంది. విశాఖ నగర అభివృద్ధికి తోడ్పాటు అందించే దిశలో ముఖ్యంగా ప్లాస్టిక్ వస్తువుల నుండి విశాఖ నగర విముక్తికి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రజా ప్రతినిధులకు, కౌన్సిల్ సభ్యులకు, ప్రజాసంఘాలకు, నివాసిత సంక్షేమ సంఘాలకు, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్లకు, సినీ ప్రముఖులకు, జీవీఎంసీకి నిత్యం సహాయ సహకారాలను, సమాచారాలను ప్రజలకు చేరువ చేస్తూ, అవగాహన పరుస్తున్న ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు మరీ ముఖ్యంగా విశాఖపట్నం నగర ప్రజలకు విశాఖపట్నం నగరపాలక సంస్థ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ.. అలాగే మహా విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకంగా 2023 మార్చ్ 28, 29వ తేదీలలో జరుగనున్న G-20 సదస్సునకు వివిధ దేశాల ప్రతినిధులు విచ్చేయుచున్నందున, మహా విశాఖ నగరాన్నిపరిశుభ్రతతో, సుందరీకరణతో తీర్చిదిద్దుటకు ఇప్పటి నుండే ప్రణాళికలు చేపట్టే కార్యక్రమాలు జరుగుచున్నందున, కావలసిన సహాయ సహకారాలను కూడా అందించాలని కోరుకుంటూ అందరికీ నా ప్రతేక ధన్యవాదాలు తెలియ చేసుకుంటున్నాను.

# గణతంత్ర దినోత్సవాన పతాకావిష్కరణ చేసిన కలెక్టర్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ఏర్పడిన తరువాత తొలిసారిగా జరిగిన గణతంత్ర దినోత్సవ సభలో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి జాతీయ పతాకను ఎగురవేశారు. గురువారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన పోలీసు వందనం స్వీకరించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆయన సందేశం ఇస్తూ 74 సం.ల క్రితం ఇదే రోజున మన రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చుకున్నామని రవి తెలిపారు. జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తరువాత జిల్లా ప్రగతిని గురించి వివరించారు. పద్మశ్రీ అవార్డు పొందిన చింతలపాటి వెంకటపతి రాజును ఈ సందర్భంగా సన్మానించారు. తర్వాత వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. అనంతరం వివిధ శాఖలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రదర్శిస్తున్న శకటాలు అందరినీ అలరించాయి. శకటాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శకటంకు ప్రథమ బహుమతి లభించింది. రెండవ స్థానంలో స్కిల్ డెవలప్మెంట్ డిఎస్పిఓ నిలిచింది. మూడో బహుమతి స్వచ్ఛ సంకల్పంకు దక్కింది. స్టేడియంలో వివిధ శాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను కలెక్టర్ సందర్శించారు. వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంస పత్రాలు జిల్లా కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ, గౌతమీశాలి, అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.వి. సత్యవతి తదితరులు పాల్గొన్నారు



# ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్‌లో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్టియర్ డివిజన్ ఆధ్వర్యంలో రైల్వే ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రేమ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించిన డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ అనూప్ కుమార్ సత్పతి జీ! అనంతరం డివిజనల్ రైల్వే మేనేజర్ కు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమం కింద రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది మార్చ్ పాస్ట్ నిర్వహించారు.భారత్ స్కౌట్



గైడ్ మరియు NCC విద్యార్థులు పెద్ద సంఖ్యలో మార్చ్ పాస్ట్‌లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ అనూప్ కుమార్ సత్పతి మాట్లాడుతూ విశాఖ పట్నంకు మరో వందేభారత్ రైలు త్వరలో రాబోతోందని అన్నారు! జనవరి 15న తాను జర్నలిస్టులతో కలిసి రాజమండ్రి వెళ్లానని, అక్కడి నుంచి వందేభారత్ రైలులో విశాఖపట్నంకు తిరిగొచ్చానని చెప్పారు. పరిశుభ్రత, నిర్వహణతో పాటు ఇతర అంశాలకు సంబంధించి వాల్టేర్ మండల్ సుమారు 13 అవార్డులు సాధించడం గర్వించదగ్గ విషయమన్నారు! ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గొలగాని శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపిన బోని



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు, 11వ వార్డు అధ్యక్షులు మేయర్ భర్త గొలగాని శ్రీనివాస్ జన్మదిన వేడుకలను పెదగదిలి మేయర్ క్యాంప్ ఆఫీస్ వద్ద నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆరిలోవ , చినగదిలి, పెదగదిలి, హనుమంత వాక తదితర ప్రాంతాల లో ఆయన అభిమానులు కట్టిన ఫ్లెక్సీలు పండగ వాతావరణాన్ని నెలకొన్నాయి . మేయర్ క్యాంప్ ఆఫీస్ ప్రాంతమంతా సందడిగా మారింది. 11వ వార్డు వైసిపి బీసీ సెల్ అధ్యక్షులు బోని శ్రీనివాస రావు గొలగాని శ్రీనివాస్ కు పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆయనతో భారీ కేక్ ను కట్ చేయించారు. అనంతరం కేకును అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా గొలగాని మాట్లాడుతూ నా పుట్టినరోజు వేడుకలకు ఇంతమంది అభిమానులు నాకోసం వచ్చి శుభాకాంక్షలు తెలిపినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## కలెక్టర్ బంగ్లాలో పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున గురువారం కలెక్టర్ బంగళాలో పతాకావిష్కరణ చేశారు. ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్, క్యాంపు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. వారికి కలెక్టర్ మిఠాయిలు పంచి పెట్టారు.

# వివిధ బలగాల కవాతు నుండి గౌరవవందనాన్ని స్వీకరించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దక్షిణ మధ్య రైల్వే 74వ గణతంత్ర దినోత్సవాన్ని ఈరోజు 26 జనవరి 2023న సికింద్రాబాద్‌లోని రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ గ్రౌండ్స్‌లో ఉత్సాహంగా మరియు దేశభక్తి ఉట్టిపడేలా ఉత్సాహంతో నిర్వహించుకోవడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ జాతీయ జెండాను ఆవిష్కరించి, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌కు మరియు వివిధ బలగాల కవాతు నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రైల్వే సిబ్బందికి శుభాకంక్షాలు తెలియజేసారు. భారతదేశం యొక్క ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్యానికి దీపస్తంభంగా ప్రపంచం అనుకరించేలా నిలిచింది. భారతీయ రైల్వేలు ప్రతి సంవత్సరం దేశ సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తూ దేశం యొక్క వృద్ధిలో తన వంతు సహకారం అందించడం ఎంతో గర్వదాయకమైనదని అన్నారు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 2022 నుండి డిసెంబర్ 2022 వరకు రూ. 13,787 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే తొమ్మిది నెలల కాలంలో పోల్చితే దాదాపు 35% అధికంగా ఉంది. జోన్ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు అతి తక్కువ వ్యవధిలో 100 మిలియన్ టన్నుల సరకు రవాణా సాధించి చరిత్ర సృష్టించింది. ఈ మైలు రాయి కేవలం 9 నెలల 9 రోజుల్లోనే సాధ్యపడిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేవలం 9 నెలల 16 రోజుల్లోనే 10,000 కోట్ల సరుకు రవాణ ఆదాయం ఆర్జించడం జరిగిందని పేర్కొన్నారు .

అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే ఏప్రిల్ నుండి డిసెంబర్ 2022 వరకు 189 మిలియన్ల ప్రయాణికులను వివిధ గమ్యస్థానాలకు చేర్చింది. దీని వల్ల రూ. 3,782 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరంలో పోల్చితే ఇది 86% అధికమన్నారు దక్షిణ మధ్య రైల్వే తన కార్యకలాపాల లో సురక్షిత మరియు భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తోంది. భద్రతను పెంపొందించే దిశగా, భారతీయ రైల్వేలలో అత్యుత్తమ గుర్తింపును పొందే విధంగా జోన్ క్రమం తప్పకుండా ట్రాక్ నిర్వహణ కార్యకలాపాలు నిర్వహించబడు తున్నాయి. రైలు మరియు రోడ్ భద్రతను పెంపొందించడానికి రోడ్ అండర్ బ్రిడ్జి మరియు రోడ్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించడం ద్వారా 48 కాపలా గల లెవెల్ క్రాసింగ్‌లు తొలగించబడ్డాయి. 64 చోట్ల వంతెనల నిర్మాణం లేదా ఇప్పటికే ఉన్నవాటి పునరుద్ధరణ పనులు చేపట్టారు. జోన్ అంతటా 146 ఎక్స్‌ప్రెస్ రైళ్లకు కీలకమైన రాత్రి ప్రయాణ సమయంలో ప్రయాణించే ప్రయాణికులకు తోడుగా రక్షణ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు .

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పూర్తయ్యే దశలో వున్న ప్రాజెక్ట్‌లకు ప్రాధాన్యతనిస్తూ, అత్యుత్తమ వేగంతో మౌలిక సదుపాయాల కల్పనకు దక్షిణ మధ్య రైల్వే తార్కాణంగా నిలిచింది. కొత్త లైన్ల రూపంలో డబ్లింగ్ మరియు ట్రిప్లింగ్ ద్వారా జోన్ 198 కి.మీ.ల ట్రాక్ నెట్‌వర్క్‌కు జోడించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ దిశగా ఈ ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే 574 కి.మీ.ల విద్యుదీకరణను పూర్తి చేసిందని తద్వారా భారతీయ రైల్వేలోని అన్ని జోన్ల కంటే దక్షిణ మధ్య రైల్వే అత్యధిక విద్యుదీకరణను పూర్తిచేసిందని వెల్లడించారు .దక్షిణ మధ్య రైల్వే అంతటా సామర్థ్యాన్ని పెంపుదల చేయడంలో భాగంగా అధిక విభాగాల్లో రైలు వేగ పరిమితిని పెంపుదల చేయడంతో గరిష్ఠ స్థాయికి చేరుకుంది. ఇందులో స్వర్ణ చతుర్భుజి, స్వర్ణ వికర్ణి మరియు అధిక రద్దీ వున్న మార్గాలలోని 1743 రూట్ కిలో మీటర్ల మేర అన్ని విభాగాలలో వేగం గంటకు 130 కి.మీ.లకు పెంచబడిందని అరుణ్ కుమార్ జైన్ వివరించారు .

అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ భారతీయ రైల్వేలకు గర్వకారణం. ఈ రైలు సికింద్రాబాద్ మరియు విశాఖపట్నం మధ్య జోన్‌లో తన పరుగును ప్రారంభించింది. రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లను కలుపుతూ ఈ సెమీ హైస్పీడ్ రైలును మకర సంక్రాంతి పండుగ రోజున మన గౌరవనీయులైన ప్రధాన మంత్రి ప్రారంభించడం జరిగిందని తెలిపారు .

మన జాతీయ త్రివర్ణ పతాకానికి వందనం చేయు శుభ సందర్భాన రైలు వినియోగదారులకు సేవ చేయడానికి మరియు భారతీయ రైల్వేల నిర్దేశిత లక్ష్యాలను సాదించేందుకు త్రికరణ శుద్ధితో పాటుపడాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నాను.దక్షిణ మధ్య రైల్వే అన్ని విధాలుగా అద్భుతమైన పనితీరు కనబరచడానికి ప్రతి అడుగులో అంకితభావంతో పని చేస్తున్న ఉద్యోగుల నిబద్ధతకు నిదర్శనమని, మీ ఔత్సాహిక పని విధానం మరియు సమిష్టి కృషి అత్యుత్తమ ఫలితాలను సాధిస్తాయని, దక్షిణ మధ్య రైల్వేను ఎల్లవేళలా శిఖరాగ్రంలో నిలుపుతాయని విశ్వసిస్తున్నానని శ్రీ అరుణ్ కుమార్ జైన్ అన్నారు. రైల్వే ప్రత్యేక బలగాల కమాండోలు చేసిన విన్యాసాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అలాగే రైల్వే పాఠశాల విద్యార్థులు, ఉద్యోగులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనకు అద్భుత స్పందన లభించింది.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488